నేటి కందం- నేటికి అందం

కాలును కదిపెడి యవసర
మే లేకుండంగ పొంద నేపని నైనన్
మేలొనకరించెడి-యంత
ర్జాల దినోత్సవమును మహి జరిపించ వలెన్ !!
(అక్టోబరు 29 అంతర్జాతీయ అంతర్జాల దినం..)



-రాధశ్రీ
సెల్:9494481210

# నేటి నిజం
తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

పెద్దోళ్ల పార్టీలకు
ఫాంహౌజులే నిలయం
దానిచుట్టే రాజకీయ
దారి కాచే వలయం
మాదకద్రవ్యాల మత్తు
మరలుగొలిపె అడ్డా
సేవించక ఉండగలదా
చెంచడైనా ప్రతిబిడ్డ

చురక



-వేల్పుల నారాయణ
9440433475

హైదరాబాద్ మంగళవారం 29-10-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:69 పేజీలు:6 వెల: రూ.1/-


# తెలంగాణ రాష్ట్రంలో మద్య నిషేధం లేదు

**- హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బ తీస్తే ఊరుకునే ప్రసక్తే లేదు**

**-బిఆర్ఎస్,బిజెపి ఒక్కటే...ఆరోపణఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీ..**

**-రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

హైదరాబాద్ అక్టోబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తెలంగాణ రాష్ట్రంలో మధ్య నిషేధం లేదని హైదరాబాద్ ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేసారు.హైదరాబాద్ లో మీడియా సమావేశం లో మాట్లడుతూ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ఫామ్ హౌస్ లో భయభ్రాంతులకు గురి చేసే విధంగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసి హైదరాబాద్ ఆర్థికంగా దెబ్బతినేలా వ్యవహరిస్తున్నారని చట్టంలో ఉన్న విధంగా ఫంక్షన్ లూబ్బార్యక్రమాలు చేసుకోవచ్చు..ఫంక్షన్లు చేసుకునేటప్పుడు ఎక్సైజ్ నిబంధనల మేరకు మద్యం అనుమతులు తీసుకోవాలి. .ముఖ్య మంత్రి మంత్రులకు ఫామ్ హౌస్ లలో జరుగుతున్న కార్యక్రమాలపై అవసరము లేదు..అక్కడ జరుగుతున్న ఫామ్ హౌస్ లో డిస్టబెన్స్ పై ఫిర్యాదు మేరకే పోలీసులు దాడి చేశారన్నారు. అక్కడ అనుమతులు లేని విదేశీ మద్యం దొరికింది..కేసు రిజిస్టర్ చేశారు.. దాని తదుపరి జరిపిన పరీక్షల్లో డ్రగ్స్ తీసుకున్నట్లు వెల్లడైంది..తరువాత నార్కోటిక్ డ్రగ్స్ కేసుగా నమోదు చేశారు..మేము వెళ్లి రాజకీయంగా ఎవరిమీద కేసు పెట్టాలని చూడలేదన్నారు.అక్కడ పంప్ జరుగుతున్న పార్టీపై పోలీసులు కేసు నమోదు చేశారు అది రాజకీయంగా కేసీఆర్ బావమరిది కావడంతో మీడియా అట్రాక్ట్ అయింది..మేము ఏవరం స్పందించలేదు.. మేము స్పందిస్తలేమని స్వయంగా ఈ దేశ హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పోలీసుల మనోధైర్యాన్ని ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడుతున్నారని,బండి సంజయ్ మాట్లాడిన తర్వాత పోలీసులు సమర్థవంతంగా పనిచేయడానికి ఇబ్బంది పడే పరిస్థితి ఎదురవుతుందని చెప్పారు.చట్టాన్ని ,న్యాయాన్ని పోలీసులు ఎటువంటి విచక్షణ వివక్ష లేకుండా దర్యాప్తు చేయాలని హైదరాబాద్ ఇంచార్జి మంత్రిగా కోరుతున్నానన్నారు.అర్ధరాత్రి డిజె సౌండ్ పెట్టి పక్క వాళ్లకు ఇబ్బంది కలిగే ప్రయత్నం చేస్తే పోలీసులు అక్కడికి వెళ్లి దాడి చేశారు అది విఐపి బామ్మర్ది కావడం వల్ల మీడియా అక్కడికి వెళ్లింది ఇందులో ముఖ్యమంత్రి ,మంత్రుల కుట్ర ఉందని అంటున్నారుమా ప్రభుత్వానికి ఎవరి మీద కక్ష సాధింపు చర్యలు లేవు..మీ కన్నా మంచిగా ఈ ప్రభుత్వాన్ని నడిపి ప్రజల్లో ప్రశంసలు పొంది ప్రయత్నం చేస్తున్నాం..ప్రజల దృష్టి మళ్లించడానికి కక్ష సాధింపు ధోరణి అని ప్రయత్నం చేస్తున్నారు. ప్రాంతీయ పార్టీలకు రాజకీయ కక్షలు ఉంటాయి జాతీయ పార్టీలకు రాజకీయ కక్షలు ఉండవు..హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఫామ్ అవుతులలో స్వేచ్ఛగా విందు వినోదాలు చేసుకోవచ్చు. .ఇలాంటి అశ్లీలత లేకుండా మాదక దవ్యాలకు తావు లేకుండా మద్యపానం అనుమతులు తీసుకొని విందులు చేసుకోవచ్చు మీరు అనుమతులు తీసుకోకుండా విదేశీ మద్యం వాడుతూ అర్ధరాత్రి డిజె సౌండ్స్ పెట్టి ఇబ్బందులు కలిగిస్తార..బట్ట కాల్చి మీద వేయడమేనా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన నాడు మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పు చేశారు. ఇప్పుడు చిప్ప చేతికిచ్చి పోయారు..మీరు 7 లక్షల కోట్ల అప్పు చేసిన ఒకటో తారీకు జీతం ఇవ్వలేదు మేము ఒకటో తారీకు జీతం ఇస్తున్నాం..2022 నుండి ఒకడిఏ కూడా ఇవ్వలేదు.. మేము డిఎ ప్రకటించాం గురుకుల భవనాలకు కిరాయిలు ఇవ్వలేదు మేము ఇచ్చాం..హాస్పిటల్లో మీరు పెట్టిన బకాయిలకు మేము పెండింగ్ లు క్లియర్ చేసాం,రైతు రుణమాఫీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 కి గ్యాస్ ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం..ప్రభుత్వాన్ని బదనం చేసే ప్రయత్నం చేస్తున్నారుహైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీయడానికి ఎవరు చేసినా ఊరుకునే ప్రసక్తి లేదు రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వాన్ని బదనాం చేసే ప్రయత్నం చేస్తున్నారు రేవు పార్టీలకు మాదకద్రవ్యాలకు అనుమతి లేదు మేము ప్రజాహిత కార్యక్రమంలో బిజీగా ఉన్నాం తెలంగాణ సమాజం గమనించాలని కోరారు. ఉదయం మద్యం దొరికింది ఎక్సైజ్ కేసు పెట్టాం సాయంత్రం డ్రగ్స్ పాజిటివ్ వచ్చింది డ్రగ్స్ కేసు పెట్టాం..దీనిపై కిషన్ రెడ్డి స్టాండ్ ఏంటో చెప్పాలి హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఏం మాట్లాడుతున్నారు ఈటెల రాజేందర్ ఎందుకు స్పందించడం లేదుసంజయ్ కి ఒక ఎజెండా కాంగ్రెస్ బిఆర్ఎస్ ఒకటే అని.. బిజెపి నుండి ఇచ్చిన స్క్రిప్ట్..మనిద్దరికీ సంబంధం లేదని కేసీఆర్ చెప్పిన స్క్రిప్ట్ బండి సంజయ్ చెప్తారు..ముందు నుండి ఒకటి ఆరోపణఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీ..అని పొన్నం ఎద్దేవా చేసారు

## ఆర్మీ వాహనంపై ఉగ్రవాదులు కాల్పులు.. టెర్రరిస్ట్ హతం

న్యూఢిల్లీ, అక్టోబర్ 28: జమ్ము కశ్మీర్ ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవలే కాలంలో ఆ ప్రాంతంలో ఉగ్రవాదులు రెచ్చిపోతున్నారు. ఎక్కడో ఒకచోట భద్రతా బలగాలపై కాల్పులకు తెగబడుతున్నారు. తాజాగా అఖ్నూర్ సెక్టార్ లో ఆర్మీ వాహనం పై ఉగ్రవాదులు కాల్పులు జరపడం కలకలం సృష్టించింది.

ఆర్మీ అధికారులు తెలిపిన సమాచారం ప్రకారం.. అఖ్నూర్ సెక్టార్ ప్రాంతంలో సోమవారం ఉదయం 7 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆర్మీ వాహనంపై పలు రౌండ్లు కాల్పులు జరిపిన ఉగ్రవాదులు అనంతరం అక్కడి నుంచి పారిపోయారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు.. ఉగ్రవాదుల కోసం భారీ సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో ఓ ఉగ్రవాదిని ఆర్మీ మట్టుబెట్టినట్లు తెలిసింది. దీపావళి సందర్భంగా జమ్ము ప్రాంతంలో విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు జరుగుతోన్న తరుణంలో ఈ ఘటన చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది.

కాగా, జమ్ముకశ్మీర్ అంతటా.. ముఖ్యంగా లోయలో గత వారంలో జరిగిన కాల్పుల్లో ఇద్దరు సైనికులు సహా కనీసం 12 మంది మరణించారు. అక్టోబర్ 24న, బారాముల్లాలోని గుల్‌మార్గ్ సమీపంలో ఉగ్రవాదులు ఆర్మీ వాహనంపై మెరుపుదాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడిలో ఇద్దరు సైనికులు, ఆర్మీలో పనిచేస్తున్న ఇద్దరు కూలీలు మరణించారు. అంతేకాకుండా గాందర్‌బల్ జిల్లాలో సోన్‌మార్గ్ ప్రాంతంలో జరిగిన కాల్పుల్లో ఓ వైద్యుడు, ఐదుగురు వలస కార్మికులు మృతి చెందారు.

## అప్రమత్తంగా ఉందాం - ఆనందంగా దీపావళి ని జరుపుకుందాం - రంగనాథ్



హైదరాబాద్, అక్టోబర్ 28:అబిడ్స్ లో అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రమాద వివరాలను స్థానికులను అడిగి తెలుసు కున్నారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, జాగ్రత్తలు పాటిద్దాం..దీపావళిని సురక్షితంగా జరుపుకుందాం అని ఆయన ఈ సందర్భంగా సూచించారు. హైదరాబాద్ నగరంలోని పలు టపాసుల దుకాణ సముదాయల వద్ద హైడ్రా బృందాలు భద్రతపై అవగాహన కల్పించనుందని తెలిపారు.

అబిడ్స్ క్రాకర్స్ షాప్ లో జరిగిన భారీ అగ్ని ప్రమాదం నేపథ్యంలో హైడ్రా అప్రమత్తం అయ్యిందన్నారు.

బాణాసంచా గోదాంల రక్షణకు మార్గదర్శకాలు..డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు పటాకుల దుకాణాల యజమానులు, కస్టమర్లకు పలు జాగ్రత్తలు తెలియజేస్తున్నారన్నారు. బాణసంచా గోదాంలతో పాటు.. వాటి రక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై మార్గదర్శకాలు తెలియజేశారన్నారు. అగ్నిమాపక పరికరాలను ఉపయోగించడం.. అత్యవసర పరిస్థితుల్లో మంటలను ఆర్పే సాధనాలను ఎలా సమర్థవంతంగా ఉపయోగించాలనే విషయాలను తెలిపారు. ఎమర్జెన్సీ ఎస్కేప్ ప్లాన్లు.. తప్పించుకునే మార్గాలు, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎలా తప్పించుకోవాలనే విషయాలపై డీఆర్ఎఫ్ బృందాలు అవగాహన కల్పించారు.

# అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత.. మంత్రి శ్రీధర్ బాబు

**-లాభాల్లో కాంట్రాక్టు ఉద్యోగులకు న్యాయం చేశాం..**

**-మొక్కలను నాటండి.. ఆహ్లాదాన్ని పంచండి..**

కరీంనగర్,అక్టోబర్ 26: సింగరేణి సంస్థ అభివృద్ధితో పాటు ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఐటీ- ఎలక్ట్రానిక్స్ అండ్



కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. సోమవారం సింగరేణి సంస్థ, రామగుండం-3 ఏరియా ఆధ్వర్యంలో జీఎం కార్యాలయ సమీపంలో 9 హెక్టార్ల విస్తీర్ణంలో సుమారు రూ.3కోట్ల 56 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఎకో పార్క్‌కు మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన, భూమిపూజ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థ అభివృద్ధితో పాటు, ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. భవిష్యత్తులో కూడా సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సింగరేణి సంస్థకు వచ్చిన లాభాల్లో కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా భాగస్వాములను చేశామని, గోదావరిఖనిలోని సింగరేణి మెడికల్ కళాశాలలో 7శాతం సీట్లు- ఉద్యోగుల పిల్లలకు వచ్చేలా ఏర్పాటు చేస్తామని, ముమ్మందు సింగరేణిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చెవడతామన్నారు. ఎకో పార్కునందు సుందరీకరణ కోసం వివిధ రకాల మొక్కలు నాటడమే కాకుండా బట్టర్ ఫ్లై గార్డెన్, లైటింగ్, వాటర్ ఫౌంటేన్లు, పక్షుల సందర్శన కేంద్రం తదితర వాటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

ఈ ఎకో పార్క్ పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ఎకో పార్కు నిర్మాణ పనులకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే వారి దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం జి.యం. కార్యాలయం నందు మహిళా ఉద్యోగుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన క్రెచ్ (శిశు సంరక్షణ కేంద్రం) భవనాన్ని ప్రారంభించి, మహిళా ఉద్యోగులతో మాట్లాడి ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్, అధికారుల సంఘం అధ్యక్షులు వెంకటరమణ, రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటు-జిఎంలు జి.రఘుపతి, బి.సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ వై.విజయశేఖరబాబు, ఫైనాన్స్ విభాగాధిపతి శ్రీనివాసులు, సివిల్ విభాగాధిపతి రాజేంద్ర కుమార్, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, ఫారెస్ట్రీ అధికారి కళ్యాణ్, అధికారులు చంద్రశేఖర్, షబ్బీరుద్దీన్, గుర్రం శ్రీహరి, ఐలయ్య, రాజేశ్వరి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నెలరోజుల పాటు నగరంలో పోలీసు ఆంక్షలు

హైదరాబాద్ అక్టోబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలతో రాజధాని హైదరాబాద్ అట్టుడుకుతున్నది. రేవంత్ సర్కార్ అనాలోచిత నిర్ణయాలకు వ్యతిరేకంగా, ఎన్నికల హామీల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బాధితులు సచివాలయాన్ని ముట్టడిస్తున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో పోలీసులు ఆంక్షలు విధించారు. నెలరోజుల పాటు ఆంక్షలు విధిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. నగరంలో అశాంతిని సృష్టించడానికి పలు సంస్థలు, పార్టీలు ప్రయత్నిస్తున్నాయని విశ్వసనీయ సమాచారం అందిందని, ఈ నేపథ్యంలో ఆంక్షలు విధిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సోమవారం నుంచి నవంబర్ 28 వరకు సభలు, సమావేశాలు, ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలపై నిషేదం విధిస్తున్నట్లు తెలిపారు. ఐదుగురికి మించి గుమికూడితే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. బీఎన్ఎస్ సెక్షన్ 163 కింద ఆంక్షలు విధించినట్లు తెలిపారు.కాగా, ఏక్‌పోలీస్ విధానం అమలు, సస్పెండ్ చేసిన కానిస్టేబుళ్లను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బెటాలియన్ కానిస్టేబుళ్లు చేస్తున్న ఆందోళన ఉధృతమైంది. యూనిఫాంలతో వచ్చి సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే పోలీసులు హైదరాబాద్‌లో ఆంక్షలు విధించారు.

## ఏఎన్నార్ జాతీయ పురస్కారం అందుకున్న చిరంజీవి



హైదరాబాద్, అక్టోబర్ 28: అన్నపూర్ణ స్టూడియోలో 2024కి గాను ఏఎన్నార్ జాతీయ పురస్కారాల వేడుకల కార్యక్రమం ఘనంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమానికి ప్రముఖ బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవిని శాలువాతో సత్కరించి.. అక్కినేని జాతీయ అవార్డు ప్రదానం చేశారు అమితాబ్ బచ్చన్.

ఈవెంట్‌లో అక్కినేని హీరోలతోపాటు చిరంజీవి తల్లి అంజనా దేవి, దర్శకేంద్రుడు కే రాఘవేంద్రరావు, త్రివిక్రమ్ శ్రీనివాస్, నిర్మాతలు అల్లు అరవింద్, అశ్వినీదత్, యాక్టర్లు వెంకటేశ్, నాని, రాంచరణ్, ప్రకాశ్ రాజ్, బ్రహ్మానందం, ఎంఎం కీరవాణితోపాటు పలువురు సెలబ్రిటీలు పాల్గొన్నారు.

# రాష్ట్రమంతటా ఒకే పోలీస్ విధానం అమలు చేయాలంటూ నిరసనలు!



హైదరాబాద్, అక్టోబర్ 28:రాష్ట్రమంతటా ఒకే పోలీస్ విధానం అమలు చేయాలంటూ నిరసన తెలుపుతున్న టీజీఎస్పీ కానిస్టేబుళ్లను ఇవాళ సచివాలయ ముట్టడికి యత్నించారు. రాష్ట్ర నలుమూలల నుంచి నగరానికి వచ్చిన బెటాలియన్ కానిస్టేబుళ్లు సోమవారం ఉదయం సచివాలయం వద్దకు బయలుదేరారు. శాంతియుతంగా నిరసన తెలుపుతూ వస్తున్న వారిని ఎన్టీఆర్ స్టేడియం వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఈ సందర్భంగా బెటాలియన్ కానిస్టేబుళ్లు తమ ఆవేదనను వెళ్లగక్కారు. సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ జితేందర్ తమను పిలిచి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డే ఏక్ పోలీస్‌చేస్తానని వందసార్లు చెప్పాడని ఓ బెటాలియన్ కానిస్టేబుల్ గుర్తుచేశారు. కానీ ఇప్పుడు తమను కనీసం కలవడం లేదని అన్నారు. ఒక రివ్యూ మీటింగ్ పెట్టి మా సమస్యను తీర్చే సమయం కూడా లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన చేతగాక అన్ని వ్యవస్థలను నాశనం చేస్తూ.. న్యాయం చేయాలని అడిగిన వారిని అరెస్టులు చేయించడమేనా ప్రజా పాలన అని నిలదీశారు.

తమ సమస్యలను తీర్చాలని బెటాలియన్ కానిస్టేబుళ్లు, వారి కుటుంబసభ్యులు కొద్దిరోజులుగా చేస్తున్న ఆందోళనలు రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్నాయి. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలోనే శనివారం భార్యాపిల్లలతో రోడ్డెక్కిన కానిస్టేబుళ్లపై తెలంగాణ పోలీసు శాఖ క్రమశిక్షణా చర్యల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బెటాలియన్లలో ఒకే రోజు 39 మందిని సస్పెన్షన్ చేస్తూ అర్ధరాత్రి వేళ ఉత్తర్వులు ఇచ్చింది. తమ సహోద్యోగులు సస్పెన్షన్ గురికావడంతో వారికి బెటాలియన్ కానిస్టేబుళ్లంతా బాసటగా నిలిచారు. ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ సస్పెన్షన్‌ను వెనక్కి తీసుకోవాలని బెటాలియన్ల ముట్టడి చేపట్టారు. గంటలకొద్దీ బెటాలియన్ ముఖద్వారం వద్ద నిరసన చేపట్టినా.. కమాండెంట్ పట్టించుకోకపోవడంతో పట్టరాని కోపంతో రోడ్డెక్కారు. అనంతరం రాత్రి వేళ కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేపట్టారు. అయినప్పటికీ సర్కారులో చలనం రాకపోవడంతో ఉద్యమ కార్యాచరణ ప్రకారం సోమవారం సచివాలయ ముట్టడికి పిలుపునిచ్చారు

బెటాలియన్ కానిస్టేబుళ్లు సెక్రటేరియట్ ముట్టడికి పిలుపునివ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సెక్రటేరియట్ వద్ద భద్రత కట్టుదిట్టం చేశారు. సచివాలయం చుట్టూ భారీగా పోలీసులను మోహరించారు. పరిపాలన సౌధం చుట్టూ 163 సెక్షన్ విధించారు. సెక్రటేరియట్ పార్కింగ్ గ్రౌండ్‌లో సుమారు 200 మంది సిబ్బందిని మోహరించారు. ఎన్టీఆర్ స్టేడియం వద్ద పోలీసు వాహనాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచారు. కాగా, వీడియోలు తీయడానికి మీడియాకు అనుమతి లేదని పోలీసులు చెబుతున్నారు.

## విద్యుత్ ఛార్జీల పెంపు- ప్రతిపాదన తిరస్కరణ

హైదరాబాద్, అక్టోబర్ 28:తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఈఆర్‌సీ) రాష్ట్రంలోని సామాన్య వినియోగదారులకు భారీ ఊరటనిచ్చింది. కరెంట్ బిల్లు పెంపు ప్రతిపాదనను సోమవారం ఈఆర్‌సీ తిరస్కరించింది. 800 యూనిట్లు దాటితే ఫిక్స్‌డ్ చార్జీలు రూ.10 నుంచి రూ.50 పెంచేందుకు అనుమతులు ఇవ్వాలని డిస్కమ్ లు ప్రతిపాదించాయి. సుదీర్ఘ చర్చల తర్వాత, ఈఆర్‌సీ డిస్కమ్‌ల ప్రతిపాదనను తిరస్కరించింది.

"అన్ని పిటిషన్లపై ఎలాంటి లాప్స్ లేకుండా వెల్లడించాలని నిర్ణయించింది. 40 రోజుల తక్కువ సమయంలో నిర్ణయం వెలువరిస్తున్నాం. విద్యుత్ సంస్థల ఆర్థిక స్థితిగతులు, వినియోగదారులు, ప్రభుత్వ సబ్సిడీ దృష్టిలో పెట్టుకొని కమిషన్ నిర్ణయం తీసుకుంటుంది. ఎనర్జీ చార్జీలు ఏ కేటగిరిగిలో కూడా పెంచడం లేదు. స్థిర చార్జీలు రూ.10 యధాతథంగా ఉంటాయి.

## ఎమ్మెల్యే పదవికి మహారాష్ట్ర మాజీ సీఎం నామినేషన్..



న్యూఢిల్లీ, అక్టోబర్ 28: మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పృథ్వీరాజ్ చవాన్ కరాద్ సౌత్ అసెంబ్లీ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. నియోజకవర్గానికి చెందిన పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయానికి వెళ్లిన పృథ్వీరాజ్ చవాన్.. రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు.

కాగా మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల్లో వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. జార్ఖండ్‌లో నవంబర్ 13, 20 తేదీల్లో రెండు విడతల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుండగా.. మహారాష్ట్రలోని 288 స్థానాలకు ఒకే విడతలో నవంబర్ 20 పోలింగ్ నిర్వహించనున్నారు. రెండు రాష్ట్రాల్లో ఈ నెల 23న ఓట్లను లెక్కించి, ఫలితాలను వెల్లడించనున్నారు. మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి మధ్య ప్రధాన పోటీ నెలకొని ఉంది. మొత్తం ఆరు ప్రధాన పార్టీలు రెండు కూటములుగా ఏర్పడి పోటీపడుతున్నాయి. 2019 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఒక్కటిగా ఉన్న శివసేన, ఎన్సీపీ పార్టీలు చీలకల వల్ల ఈ సారి రెండేసి పార్టీలుగా మారాయి. ఏక్‌నాథ్ షిండే శివసేనను, అజిత్‌పవార్ ఎన్సీపీని చీల్చారు.

# ప్రపంచ మానవ జీవనశైలిని సమూలంగా మార్చిన అంతర్జాల విప్లవం !

## (29 అక్టోబర్ 2024 : "అంతర్జాతీయ అంతర్జాల దినం" సందర్భంగా)

నాటి పాతరాతి యుగం నుంచి నేటి డిజిటల్ ఏఐ-ఎంఎల్ యుగం వరకు మానవ పరిణామక్రమంలో ఊహకందని మార్పులు ఉప్పెన వలె విశ్వ మానవాళిని చుట్టేస్తూ, జీవనశైలిలో అద్వితీయ మార్పులకు నాంది పలుకుతున్నది. భూమి కుగ్రామమైంది. దేశ సరిహద్దులు వెలవెలబోతున్నాయి. దూరాలు దగ్గరైపోయాయి. క్షణాల్లో ప్రపంచంలో ఏమూలలో ఉన్న వ్యక్తితో అయినా వీడియో కాల్ చేసి ముచ్చట్లలో మునిగి పోయే రోజులు వచ్చాయి. స్మార్ట్‌ఫోన్‌లో విశ్వం ఇమిడి పోయింది. అర చేతిలో వైకుంఠం వెలసింది. స్మార్ట్ చరవాణి మానవ దేహంలో అంర్భాగమైంది. యూట్యూబ్, యూపిఐ చెల్లింపులు, ఆన్‌లైన్ వ్యాపారాలు, ఫేస్‌బుక్కుల చిత్రాలు, ట్విట్టర్ కూతలు, మెసెంజర్ మాయలు, గూగుల్ విషయ మతలబులు, ఇన్స్టాగ్రామ్ ఇకమతులు, వాట్సఅప్ వయ్యారాలు, ఏఐ-ఎంఎల్ అద్భుత మర మనుషులు లాంటి సామాజిక మాద్యమాల్లో తలదూర్చకుండా పొద్దు గడవడం లేదు. సెల్‌ఫోన్ చేతుల్లో లేకపోతే మనసు మనసులో ఉండడం లేదు. సంటోడికి ముద్ద దిగాలంటే స్మార్ట్‌ఫోన్ లేదా టీవీలో వీడియో చూపాల్సిందే. ఈ అత్యద్భుత అసాధ్యాలను సుసాధ్యం చేయడానికి మానవుడు కనిపెట్టిన అపూర్వ "ఇంటర్‌నెట్ లేదా అంతర్జాలం" అనేదే ఏకైక ఎలక్ట్రానిక్ సాధనంగా ప్రపంచం ముందు నిలిచింది.

అర్థ శతాబ్దపు అద్భుత అంతర్జాల సేవలు:

అంతర్జాల వల భూమిని చుట్టి 850 కోట్ల విశ్వ మానవాళిని ఒకే వలలో కూర్చి ఏకం చేస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా కంప్యూటర్ వ్యవస్థలను రిమోట్ కంట్రోల్ ద్వారా అనుసంధానం చేస్తూ సమాచార వితరణ చేయడమనే బాధ్యతలను ''అంతర్జాలం'' సునాయాసంగా, విజయవంతంగా నిర్వహిస్తున్నది. నేటి 'డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ లేదా వరల్డ్ వైడ్ వెబ్'ను 1989లో 'టిమ్ బెర్నర్స్ – లీ' ద్వయం కనుగొన్నారు. ఇది 1991 నుంచి ప్రజల వినియోగానికి అందుబాటులోకి వచ్చింది. వరల్డ్ వైడ్ వెబ్, ఇంటర్నెట్ ప్రక్రియలు గత ఐదు దశాబ్దాలుగా పల్లెల నుంచి పట్నాల వరకు తమ ఉనికితో మానవాళికి ఊపిరిగా నిలుస్తున్నాయి. మానవ జీవితాల్లో పెనుమార్పులకు నాంది పలికాయి. 29 అక్టోబర్ 1969న కాలిఫోర్నియా యూనివర్సిటీలో 'చార్లీ క్లైన్ – లియొనార్డ్ క్లీన్‌రాఖ్'ల చొరవతో తొలి సారి 'ఎల్‌ఓ' అనే లాగిన్ పదాన్ని ఎలక్ట్రానిక్ మెసేజ్ ద్వారా విజయవంతంగా పంపించడంతో ఆ అద్భుత ఘట్టానికి పట్టాభిషేకం చేస్తూ ప్రపంచ మానవాళి ప్రతి ఏట 29 అక్టోబర్ రోజున "ఇంటర్నేషనల్ ఇంటర్నెట్ డే లేదా అంతర్జాతీయ అంతర్జాల దినం" పాటించుట 2005 నుంచి ఆనవాయితీగా మారింది. ప్రారంభంలో 'ఇంటర్నెట్'ను 'ఆర్పనెట్'గా పిలిచే వారు. నేడు ఇంటర్నెట్ వేదికగా వాయువేగాన్ని అధిగమించి క్షణాల్లో 'ఇన్ఫర్మేషన్ సూపర్ హైవే' రూపంలో సమాచారాన్ని వితరణ చేయడం సర్వసాధారణం అయ్యింది. ఇంటర్నెట్‌లో 'సర్ఫింగ్' అనే పదాన్ని 1992లో 'జీన్ ఆర్మర్ పోల్లీ లేదా నెట్ మమ్' ప్రవేశ పెట్టారు. 2004లో 'మార్క్ జుకెర్‌బర్గ్' ఫేస్‌బుక్‌ను కనిపెట్టాడు. 1971లో తొలిసారి 'రే టాంలిన్సన్' ద్వారా ఈ-మేయిల్ పంపడం జరిగింది. 1990లో మైక్రోసాఫ్ట్ విండోస్, 1994లో యాహూ, 1995లో ఇంటర్నెట్ ఎక్స్‌ప్లోరర్, 1998లో గూగుల్, 2006లో ట్విట్టర్, 2005లో యూట్యూబ్ లాంటి సామాజిక మాద్యమాల ఉప్పెనలు వచ్చి మానవాళిని సమాచార సముద్రంలో ముంచేస్తున్నాయి.

కింగ్ ఆఫ్ ఆల్ ఇంటర్నెట్స్:

ప్రస్తుతం గూగుల్‌ను 'కింగ్ ఆఫ్ ఆల్ ఇంటర్నెట్స్' అని పిలుస్తున్నాం. గూగుల్ అనగా 'గ్లోబల్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఓరియంటెడ్ గ్రూప్ లాంగ్వేజ్ ఆఫ్ ఎర్థ్' అని అర్థం చేసుకోవాలి. నేడు ప్రతి ఇంట, వ్యక్తి వెంట, కార్యాలయాల్లో కూడా స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌లు, ఐప్యాడ్స్, ల్యాబ్‌లాప్‌లు, కంప్యూటర్లు, కెమెరాలు, టీవీలు లాంటి పలు ఎలక్ట్రానిక్ ఉపకరణాలు 'వైఫై' సహాయంతో ఇంటర్నెట్ సేవలు అందిస్తున్నాయి. నేడు ప్రపంచవ్యాప్తంగా ఒక బిలియన్‌కు పైగా వెబ్‌సైట్లు వాడుకలో ఉన్నాయి. నేడు విశ్వవ్యాప్తంగా 50 మిలియన్ హార్స్ పవర్లకు పైగా విద్యుత్తు వినియోగించుతున్నది. నేడు ప్రపంచవ్యాప్తంగా దాదాపు ఐదు బిలియన్ల (60 శాతం జనాభాకు పైగా) ఇంటర్నెట్ వినియోగదారులు, 4 బిలియన్లకు పైగా చరవాణి వాడకందారులు, ప్రతి రోజు ఒక మిలియన్ల ప్రజలు ఇంటర్నెట్‌కు నూతన వినియోగదారులుగా చేరుతున్నారు. ప్రపంచ జనాభా సగటున 2 గంటల 16 నిమిషాలు ఇంటర్నెట్‌ను వాడుతున్నారు. అత్యధిక జనం వాడుతున్న సామాజిక మాద్యమాల్లో గూగుల్, యూట్యూబ్, ఫేస్‌బుక్‌లు ముందు వరుసలో ఉన్నాయి.

ఇంటర్నెట్ వరమా, శాపమా !

నేడు అంతర్జాలం పుణ్యాన ఈ-మెయిల్స్, పరిశోధనలు, డౌన్‌లోడ్ ఫైల్స్, ఆన్‌లైన్ చర్చలు, ఈ-విద్య, వీడియో గేమ్స్, స్నేహితుల ముచ్చట్లు, ప్రింట్ మీడియా, సామాజిక మాద్యమాలు, విజ్ఞాన వినిమయాలు, కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్, ఆర్థిక లావాదేవీలు, ఓటిటి వేదికలు, సినిమాలు, ఫైల్ ట్రాన్స్‌ఫర్లు, వర్చువల్ మీటింగ్స్, ఈ-లైబ్రరీలు, బ్యాంకింగ్ సేవలు, రవాణా రంగాలు లాంటి అసంఖ్యాక రంగాలు ఇంటర్నెట్‌ను విస్తృతంగా వినియోగిస్తున్నాయి. మానవాళికి వరంగా మారిన ఇంటర్నెట్ నేడు కొందరికి శాపంగా కూడా మారుతున్నది. ఈ సదుపాయాన్ని దుర్వినియోగం చేస్తున్న ప్రబుద్ధులు రోజు రోజుకు పెరుగుతున్నారు. పోర్న్‌సైట్లు, సైబర్ నేరాలు, పిల్లలు ఇంటర్నెట్ దురలవాటుగా మారడం, గంటల తరబడి నెట్ వాడడంతో అనారోగ్యాల పాలు కావడం, దుర్వినియోగాలు పెరగడం, స్థూలకాయ రుగ్మతలు, ఒత్తిడి పెరగడం, ఓపిక తగ్గడం, నిద్రలేమా సమస్యలు, పనిలో ఏకాగ్రత కొరవడడం, ఆన్‌లైన్‌లో అనవసర వస్తువులు సహితం కొనడం, ఆన్‌లైన్ మోసాలు, ఒంటరితనంతో మానసిక రోజులుగా మారడం లాంటి ప్రతికూల ప్రభావాల విషవలలో ఇంటర్నెట్ యూజర్స్ పడిపోవడం చూస్తున్నాం.

అంతర్జాలాన్ని సదాలోచనలతో సురక్షితంగా వాడుకుంటూ, దుష్ప్రభావాలకు దూరం/అతి జాగ్రత్తగా ఉంటూ, అభివృద్ధికి ఊతం ఇచ్చే విధంగా వాడుకుందాం. ఆరోగ్యకర వైసుదైక సమైక్య కుటుంబాన్ని నిర్మించుకుందాం. ఆత్మ సౌందర్యం పెరిగే విధంగా అంతర్జాలాన్ని వినియోగించుకుందాం. 'ఇంటర్నెట్ ఈజ్ ఫర్ బెట్టర్‌మెంట్' అనే నినాదాన్ని నిజం చేసి చూపుదాం.

– డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# అమ్రేలీలో రూ.4,900ల కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులను ప్రారంభించి, శంకుస్థాపనలు చేయనున్న పీఎమ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 28: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈనెల 28న గుజరాత్‌లో పర్యటించనున్నారు. ఆ రోజున ఉదయం 10 గంటలకు టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ (టీఏఎస్ఎల్) క్యాంపస్ ఆవరణలో సీ-295 విమానాల తయారీ కోసం నిర్మించిన టాటా ఎయిర్‌క్రాఫ్ట్ కాంప్లెక్స్‌ను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ, స్పానిష్ ప్రధానమంత్రి శ్రీ పెడ్రో శాంచెజ్‌తో కలిసి ప్రారంభిస్తారు. అనంతరం, సుమారు 11 గంటలకు, ఆయన వడోదరలోని లక్ష్మీ విలాస్ ప్యాలెస్‌ను సందర్శిస్తారు. వడోదర నుంచి సుమారు మధ్యాహ్నం 2.45 గంటలకు అమ్రేలీకి చేరుకుని దుధాలా వద్ద భారత్ మాతా సరోవర్‌ను ఆయన ప్రారంభిస్తారు. సుమారుగా 3 గంటలకు ఆయన అమ్రేలీలోని లథీ వద్ద రూ.4800ల కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించి, శంకుస్థాపనలు చేస్తారు.

వడోదరలో పీఎమ్ కార్యక్రమాలు

టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ (టీఏఎస్ఎల్) క్యాంపస్ ఆవరణలో సీ-295 విమానాల తయారీ కోసం టాటా ఎయిర్‌క్రాఫ్ట్ కాంప్లెక్స్‌ను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ, స్పానిష్ ప్రధానమంత్రి శ్రీ పెడ్రో శాంచెజ్‌తో కలిసి ప్రారంభిస్తారు. సీ-295 కార్యక్రమం కింద మొత్తం 56 విమానాల్లో, 16 విమానాలను నేరుగా స్పెయిన్‌కు చెందిన ఎయిర్‌బస్ అందిస్తుండగా, మిగతా 40 విమానాలను భారత్‌లో తయారు చేయనున్నారు.

ఈ 40 విమానాలను భారత్‌కు చెందిన టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సంస్థ తయారు చేస్తుంది. దేశంలో ఈ కేంద్రం సైనిక విమానాల కోసం మొదటి ప్రైవేట్ రంగ ఫైనల్ అసెంబ్లీ లైన్ (ఎఫ్ఏఎల్) కానుంది. ఇది విమానాల తయారీ, అమర్చడం, పరీక్షించడం, అర్హత నిర్ధారించడం, సరఫరాతో సహా పూర్తి ప్రక్రియ కోసం అవసరమైన అనుకూల వ్యవస్థను అభివృద్ధి చేస్తుంది.

టాటాలతో పాటు, భారత్ ఎలక్ట్రానిక్స్, భారత్ డైనమిక్స్ వంటి ప్రముఖ రక్షణ రంగ ప్రభుత్వ సంస్థలు, అలాగే ప్రైవేట్ రంగంలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు ఈ కార్యక్రమానికి సహకారం అందిస్తాయి.

2022, అక్టోబరు నెలలో ప్రధానమంత్రి వడోదర ఫైనల్ అసెంబ్లీ లైన్ (ఎఫ్ఏఎల్) కోసం శంకుస్థాపన చేశారు.

అమ్రేలీలో పీఎమ్ కార్యక్రమాలు

అమ్రేలిలోని దుధాలాలో ప్రధానమంత్రి భారత్ మాతా సరోవరాన్ని ప్రారంభించనున్నారు. ఈ ప్రాజెక్టును ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) విధానంలో గుజరాత్ ప్రభుత్వం, ధోలాకియా ఫౌండేషన్ల సహకారంతో అభివృద్ధి చేస్తున్నారు. వాస్తవానికి 4.5 కోట్ల లీటర్ల నీటి నిల్వ సామర్థ్యం గల ఆనకట్టను ధోలాకియా ఫౌండేషన్ మెరుగుపరిచింది. దాని లోతు, వెడల్పు పెంచి, మరింత బలోపేతం చేసిన తర్వాత ఆ ఆనకట్ట నీటి నిల్వ సామర్థ్యం 24.5 కోట్ల లీటర్లకు పెరిగింది. ఈ కారణంగా సమీపంలోని బావులు, బోర్లలో నీటి మట్టం పెరిగింది. దీంతో మెరుగైన సాగునీటి సదుపాయాలతో స్థానిక గ్రామాలు, రైతులకు ప్రయోజనం కలగనుంది.

గుజరాత్‌లోని అమ్రేలిలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సుమారు రూ. 4,900 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేస్తారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలోని అమ్రేలి, జామ్‌నగర్, మోర్బి, దేవభూమి ద్వారక, జునాగఢ్, పోర్బందర్, కచ్, బొటాడ్ జిల్లాల ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తాయి.

2,800 కోట్లకు పైగా విలువైన వివిధ రహదారుల ప్రాజెక్టులకు ప్రధానమంత్రి ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు. ఎన్‌హెచ్ 151, ఎన్‌హెచ్ 151ఎ, ఎన్‌హెచ్ 51, జునాగఢ్ బైపాస్‌లోని వివిధ విభాగాల్లో నాలుగు-వరుసలుగా అభివృద్ధి చేసిన రహదారుల ప్రాజెక్టులను ఆయన ప్రారంభించనున్నారు. జామ్‌నగర్ జిల్లాలోని ధ్రోల్ బైపాస్ నుంచి మోర్బి జిల్లాలోని అమ్రాన్ వరకు మిగిలిన విభాగం నాలుగు వరుసల రహదారి పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు.

దాదాపు రూ.1,100 కోట్లతో పూర్తి చేసిన భుజ్-నాలియా రైల్ గేజ్ కన్వర్షన్ ప్రాజెక్ట్‌ను ప్రధానమంత్రి జాతికి అంకితం చేస్తారు. ఈ విస్తృత ప్రాజెక్ట్‌లో 24 ప్రధాన వంతెనలు, 254 చిన్న వంతెనలు, 3 రహదారికి ఎగువన నిర్మించే వంతెనలు, 30 రహదారికి దిగువన నిర్మించే వంతెనలు ఉన్నాయి. కచ్ జిల్లా సామాజిక-ఆర్థిక అభివృద్ధిని మెరుగుపరచడంలో ఈ ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషించనుంది.

అమ్రేలీ జిల్లాలో నీటి సరఫరా శాఖకు చెందిన రూ.700 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధానమంత్రి ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేస్తారు. ఈ ప్రాజెక్టుల్లో భాగంగా నవ్డా నుంచి చావంద్ వరకు బల్క్ పైప్‌లైన్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఇది 36 నగరాలు, బొటాడ్, అమ్రేలి, జునాగఢ్, రాజ్‌కోట్, పోర్బందర్ జిల్లాల్లోని 1,298 గ్రామాల్లో గల సుమారు 67 లక్షల మంది లబ్ధిదారులకు అదనంగా 28 కోట్ల లీటర్ల నీటిని అందిస్తుంది. భావ్‌నగర్ జిల్లాలో పసవి గ్రూప్ ఆగ్మెంటేషన్ నీటి సరఫరా పథకం రెండో దశ పనులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ఇది భావ్‌నగర్ జిల్లాలోని మహువ, తలాజా, పాలిటానా తాలూకాల్లోని 95 గ్రామాలకు ప్రయోజనం చేకూరుస్తుంది.

పోర్బందర్ జిల్లా మోకర్‌సాగర్‌లోని కర్లీ రీఛార్జ్ రిజర్వాయర్‌ను ప్రపంచ శ్రేణి సుస్థిర పర్యావరణ-పర్యాటక గమ్యస్థానంగా మార్చడంతోపాటు, పర్యాటక రంగంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు కూడా ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు.

# అక్టోబరు 31న జాతీయ ఐక్యతా దినోత్సవ ప్రతిజ్ఞ

న్యూఢిల్లీ, అక్టోబర్ 28: సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి రోజున రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా అక్టోబరు 29న ఐక్యతా పరుగును నిర్వహిస్తున్నట్లుగా ఆకాశవాణి... మన్ కి బాత్ కార్యక్రమంలో ప్రధానమంత్రి వెల్లడించారు. అక్టోబరు 31 దీపావళి రోజునే సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి కూడా వచ్చిందని ఆయన తెలిపారు. ప్రతి యేటా అక్టోబరు 31న రాష్ట్రీయ ఏక్తాదివస్ సందర్భంగా ఐక్యతా పరుగును నిర్వహించడం ఆనవాయితీ అనీ, అయితే, దీపావళి కూడా అదే రోజున వచ్చినందున ఈసారి ఐక్యతా పరుగును అక్టోబరు 29వ తేదీ మంగళవారం నాడు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దేశ ప్రజలు పెద్ద ఎత్తున ఈ పరుగు కార్యక్రమంలో పాల్గొనాలంటూ పిలుపునిచ్చారు. ఐక్యతా పరుగు మంత్రాన్ని అందిపుచ్చుకోవాలనీ, దీనిని అన్ని ప్రాంతాలకూ తీసుకుపోవాలనీ సూచించారు.

రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమాలన్నీ సర్దార్ వల్లభాయి పటేల్ కు అర్పించే నివాళిగా ఉంటాయి. జాతీయ ఐక్యతా దినోత్సవ ప్రతిజ్ఞను అక్టోబరు 31న నిర్వహిస్తారు.

# 'డిజిటల్ అరెస్ట్' అంటూ బెదిరించే మోసపూరిత కాల్స్ పట్ల తాజా 'మన్ కీ బాత్' లో ప్రజలను అప్రమత్తం చేసిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోది

న్యూఢిల్లీ, అక్టోబర్ 28: తాజా (నిన్నటి) 'మన్ కీ బాత్'లో భాగంగా, 'డిజిటల్ అరెస్ట్', మోసపూరిత కాల్స్ గురించి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పౌరులను అప్రమత్తం చేశారు.

'పోలీసు, సీబీఐ, మాదక ద్రవ్య నిరోధ దళాలకు చెందిన అధికారులమనో, ఆర్బీఐ అధికారులమనో వంచకులు వీడియో కాల్ ద్వారా బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇటువంటి మోసాల బారిన పడకుండా ఉండేందుకు పౌరులు ఆచరించవలసిన మార్గాన్ని సూచిస్తూ, ఏ ప్రభుత్వ సంస్థా ఫోన్ లేదా వీడియో ద్వారా విచారణ చేపట్టదని మోదీ గారు ప్రజలకు గుర్తు చేశారు. డిజిటల్ అరెస్ట్ వంటి నేరాలను మొగ్గలోనే తుంచి వేసేందుకు "రుకో,సోచో,ఔర్ యాక్షన్ లో" (ఆగండి,ఆలోచించండి, ఆనంతరమే అడుగు వేయండి) అనే మంత్రాన్ని ప్రధాని ప్రకటించారు.

మోసపూరిత కాల్ ఎదుర్కొన్న తక్షణమే 1930 హెల్ప్ లైన్ ద్వారా, లేదా https://cybercrime.gov.in వెబ్ సైట్ ద్వారా అధికారులను అప్రమత్తం చేయాలని ప్రజలకు సూచించారు. 'సైబర్ సురక్షిత భారత్' నిర్మాణం పట్ల మోదీ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది." అని హోమ్ మంత్రి అమిత్ షా 'ఎక్స్' సామాజిక మాధ్యమం ద్వారా తెలియజేశారు.

# ప్రజావాణికి 66 ఫిర్యాదులు.

## -ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించిన కలెక్టర్ క్రాంతి వల్లూరు.



సంగారెడ్డి, అక్టోబర్ 28: (నేటినిజం ప్రతినిధి) :జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 66 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్, మాధురి, డి ఆర్ ఓ పద్మజ రాణి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రత్యేక యాప్

## – రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ అక్టోబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించామని రాష్ట్ర రెవెన్యూ, గృహ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని చెప్పారు. అర్హులందరికీ ఇళ్లు కట్టిస్తామని చెప్పారు. ఈ మేరకు లబ్ధిదారుల ఎంపిక కోసం రూపొందించిన యాప్‌ను సచివాలయంలో పరిశీలించారు. యాప్‌లో చేయాల్సిన మార్పులకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఆయన సూచనల మేరకు మార్పులు చేసి తరువాతి వారంలో యాప్‌ను అధికారులు అందుబాటులోకి తీసుకురానున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. "ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తాం. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. గ్రామీణ ప్రాంతాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని యాప్ తెలుగు వర్షన్‌లో ఉండాలని సూచించా. లబ్ధిదారుల ఎంపిక నుంచి ఇళ్ల కేటాయింపు వరకు టెక్నాలజీని వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలి. అర్హులైన వారందరికి ఇళ్లు కట్టించి ఇవ్వడమే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయం" అని మంత్రి తెలిపారు.

# విజయసాయి రెడ్డి కూడా జగన్ మోచేతి నీళ్లు తాగిన వాళ్లలో ఒకరు

## -జగన్ రాసిచ్చిన స్క్రిప్ట్ చదువలేదని విజయసాయిరెడ్డి ప్రమాణం చేయగలరా?

## -వైఎస్ఆర్ మ్యాండేట్ అబద్ధమని జగన్ ఆయన బిడ్డలపై ప్రమాణం చేయగలరా?

### -ఏపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సవాల్

హైదరాబాద్ అక్టోబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ):: మాజీ సిఎం జగన్ రాసిచ్చిన స్క్రిప్ట్ చదువలేదని వైసిపి నేత విజయసాయిరెడ్డి ప్రమాణం చేయగలరా? అని ఏపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. షర్మిలది ఆస్తి తగాదా కాదు అని విజయ సాయిరెడ్డి చేసిన కామెంట్లపై ఆమె రీకౌంటర్ ఇచ్చారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డితో రాజకీయంగా, ఆర్థికంగా బలపడిన వాళ్లు తనపై కామెంట్లు చేస్తున్నారని ధ్వజమెత్తారు. విజయసాయి రెడ్డి కూడా జగన్ మోచేతి నీళ్లు తాగిన వాళ్లలో ఒకరు అని, ఆయన ఇలా కాకపోతే ఎలా మాట్లాడుతారని చురకలంటించారు. ఆస్తుల్లో నలుగురు బిడ్డలకు సమాన వాటా అని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ ఆర్ మ్యాండేట్ అని, వైఎస్ఆర్ మ్యాండేట్ అబద్ధమని జగన్ ఆయన బిడ్డలపై ప్రమాణం చేయగలరా? అని షర్మిల సవాల్ విసిరారు. వైఎస్ఆర్ మరణానికి కాంగ్రెస్ ముమ్మాటికీ కారణం కాదు అని, కాంగ్రెస్‌ను రెండు సార్లు వైఎస్ఆర్ అధికారంలోకి తీసుకొచ్చారని, బంగారు బాతును ఎవరూ చంపుకోంని, సొంత కళ్లను ఎవరూ పొడుచుకోరని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకు ఎటువంటి వ్యక్తిగత సంబంధాలు లేవని స్పష్టం చేశారు. వైఎస్ఆర్ తన బిడ్డ పెళ్లికి చంద్రబాబును పిలిచారని, అలాగే తాను కూడా పిలిచానని, ప్రతిపక్ష నేతను పెళ్లికి ఆహ్వానిస్తే తన చీర గురించి కూడా విపరీత అర్థాలు తీసే జగన్ లాంటి వాళ్ళకు సభ్యతా సంస్కారం లేదన్నారు. జగన్ మోహన్ రెడ్డికి ఇంకా చంద్రబాబు పిచ్చి పోలేదని, ఇప్పటికీ అద్దంలో చూసుకున్న చంద్రబాబే కనిపిస్తున్నట్లుందని షర్మిల ఎద్దేవా చేశారు. చంద్రబాబు కళ్ళల్లో ఆనందం చూడటానికో.. ఆయన బ్రాండింగ్ ను ఫాలో అవ్వడానికో.. ఆయన్ను ఇంప్రెస్ చేయడానికో పని చేయాల్సిన అవసరం తనకు లేదని, వైఎస్ఆర్ బిడ్డగా ఎన్నటికీ రాదని మాట ఇస్తున్నానని తెలియజేశారు.

# వెలుగులు పంచాల్సిన దీపావళి తో కాలుష్యాన్ని పెంచుదామా..!?

## -బాణసంచా నియంత్రణ చేయాలి

## – పర్యావరణాన్ని కాపాడాలి.

## -ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ విజ్ఞప్తి

హైదరాబాద్ అక్టోబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: దీపావళి పర్వదినాన వాయు, ధ్వని కాలుష్యాన్ని పెంచే మాతాబులు, క్రాకర్స్ కాల్చడం ఆపేలా ప్రభుత్వం, పోలీస్ లు తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలు కూడా అందుకు సహకరించాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీహెచ్ రంగయ్య, జాతీయ సలహాదారులు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, కన్వీనర్ ముదిగొండ త్యాగరాజు తదితరులు ఆదివారం ఓ ప్రకటన లో విజ్ఞప్తి చేశారు. మానవ జీవన అవసరాలకోసం అనివార్యంగా అనేక రకాల కాలుష్యాలు పోగుపడుతున్నాయని, వాటిని నియంత్రయించాల్సిన సమాజం ఇలా పండుగల పేరుతో కాలుష్యాన్ని పెంచే కార్యక్రమాలు చేయడం తగదని వారు పేర్కొన్నారు. కొన్ని రాష్ట్రాలు గ్రీన్ క్రాకర్స్ కు మాత్రమే పండుగల రోజు కొద్దిపాటి సమయం కేటాయించాయని, తెలుగు రాష్ట్రాలు మాత్రం ఆదిశగా ఆలోచించకపోవడం అత్యంత బాధాకరమన్నారు. కాలుష్యాలు అనేక రకాల రోగాలు సృష్టిస్తున్నా పాలకులకు చీమ కుట్టినట్టు లేకపోవడం అమానుషమన్నారు. ఈ రకమైన కాలుష్యాల నియంత్రణకు ప్రభుత్వాలు జనంలో అవగాహన పెంచే కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాల్సి ఉన్నా ఆ ఊసు ఎత్తకపోవడం దారుణమన్నారు. దశాబ్దాలుగా కాలుష్యాల కారణంగా ప్రకృతి విపత్తులు భయపెడుతుంటే పాలకులకు చీమ కుట్టినట్టు లేకపోవడం ఏంటని వారు సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా తెలుగు పాలకులు స్వయం చొరవ తీసుకొని ఈ దీపావళి కి గ్రీన్ క్రాకర్స్ మినహా మతాబులు, బాంబులు కాల్చకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదికూడా సోదర డీల్లీ, హర్యానా, పంజాబ్, తమిళనాడు తదితర రాష్ట్రాల మాదిరిగా దీపావళి నాడు 8 నుంచి 10 గంటల మధ్య మాత్రమే క్రాకర్స్ కు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పండుగ అంటే వెలుగులు పంచే శుభ ఘడియలు అని, అందుకు దీపాల చిరుదివ్వెలు పండుగ మొత్తం కొనసాగేలా ప్రభుత్వం ప్రజలకు సూచించాలని వారు కోరారు. ప్రజలు కూడా మాతాబుల కంటే దీపాలకు ప్రాముఖ్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# అన్న మోసం చేశాడు.. షర్మిల కన్నీటిపర్యంతమైన షర్మిల

విజయవాడ, అక్టోబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): వైఎస్ షర్మిల బోరున విలపించారు. అన్న జగన్ చేసిన మోసాన్ని తలుచుకుని కన్నీటిపర్యంతమయ్యారు. జగన్ తన క్యాడర్‌తో తనపై అడ్డమైన కామెంట్స్ చేయిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడిన వైఎస్ షర్మిల.. 'అన్న మీద ప్రేమతో అండగా ఉంటే.. మోసం చేశారు' అంటూ కన్నీటిపర్యంతం అయ్యారు. ఆస్తి వివాదాలపై మళ్లీ మళ్లీ మాట్లాడటం ఇష్టం లేదన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు కూడా తనకు సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. 2019లో వైసీపీ 151 స్థానాల్లో విజయం సాధించిందని.. ఇంతటి అఖండ విజయం వైఎస్ఆర్ అభిమానుల వల్లే సాధ్యమైందన్నారు.

వైఎస్ఆర్ అభిమానులు అండగా నిలిచారు కాబట్టే.. వారంతా ఎంతో కష్టపడి, ఎన్నో త్యాగాలు చేస్తేనే ఆ విజయం సాధ్యమైందన్నారు. తాను, అమ్మ విజయమ్మ కూడా తమ సామర్థ్యం కంటే ఎక్కువే చేశామన్నారు షర్మిల. జగన్ అంటే ఎంతో ప్రాణం కాబట్టే.. ఆయన కోసం పాదయాత్ర చేశానన్నారు. ఓదార్పు యాత్రలు చేసి ప్రజల్లో నిలబడ్డానని అన్నారు. రెండు ఎన్నికల్లో జగన్ కోసం ప్రచారం చేశానని షర్మిల చెప్పుకొచ్చారు. జగన్ కోసం తాను ఎన్నో చేశానని.. జగన్ తన కోసం ఏం చేశారో చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు.

ఈ చెల్లెలి కోసం నేను ఇది చేశాను అని జగన్ చెప్పగలరా? అని షర్మిల ప్రశ్నించారు.

'నాకు, నా బిడ్డలకు జగన్ అన్యాయం చేస్తున్నారనేది పచ్చి నిజం. ఇవన్నీ దేవుడికి, అమ్మకు, నాన్నకు, చాలా మందికి తెలుసు. అయినా ఇలాంటి జగన్‌ను క్యాడర్ ఇంకా మోస్తుంది.

ఐదు సంవత్సరాలు ఎంఓయూ నా చేతిలో ఉంది. ఇందులో ఈ ఆస్తులు నావి అని వారు సంతకాలు పెట్టారు. ఐదు సంవత్సరాలలో నాకు ఎన్ని ఇబ్బందులు ఉన్నా.. ఆ ఎంఓయూలను వాడుకోలేదు. ఇప్పుడు ఈ ఎంఓయూ అనేక మంది చేతుల్లో ఉందంటే కారణం ఎవరు? వైఎస్ఆర్ సతీమణిని కోర్టుకు పిలిచారంటే కారణం ఎవరు? అలాంటి కొడుకును ఎందుకు కన్నాను అని ఆ తల్లి మదన పడుతుంది. ఇంకా ఎందుకు బతికి ఉన్నానా అని ఆ తల్లి బాధపడుతుంది. జగన్ బెయిల్ రద్దు అవుతుందనే కారణంతోనే మమ్మల్ని కోర్టుకు ఇచ్చారు.' అంటూ షర్మిల తీవ్రమైన కామెంట్స్ చేశారు.

'జగన్‌కు లాభం జరుగుతుందని తల్లిని సైతం కోర్టుకు లాగుతారా? ఆనాడు తండ్రి వైఎస్ఆర్ పేరును కూడా సీబీఐ ఛార్జ్‌షీట్‌లో చేర్పించారు. జగన్ తాను కేసుల నుంచి బయటపడేందుకు సుధాకర్ రెడ్డితో కేసు వేయించారు.

ఆ తర్వాత ఎజీగా కూడా ఆయనకు పదవి ఇచ్చారు. తనకు మేలు జరుగుతుంటే.. జగన్ ఎవరినైనా వాడతారు.. ఆ తర్వాత తొక్కేస్తారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఇప్పుడు అయినా ఆలోచించుకోండి. నేను తప్పు చేయలేదు కాబట్టే.. ఇంత ధైర్యంగా మాట్లాడుతున్నాను. ఇప్పుడు అయినా జగన్ మోసాలను తెలుసుకుని బయటపడతారా.. అతని మాయలకు బలి అవుతారా అనేది వైసీపీ నేతలు ఆలోచన చేసుకోవాలి' అని షర్మిల హితవు చెప్పారు.

# అవినీతిపై చర్యలు తీసుకోవాలి

## -తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

న్యూ ఢిల్లీ అక్టోబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అవినీతిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. వారు చేసిన తప్పులకు కేసీఆర్, కేటీఆర్‌లను రెండు, మూడేళ్లు కాదని.. పదేళ్ల జైలు శిక్ష కూడా తక్కువేనని అన్నారు. కాళేశ్వరం మతలబు ఏంటి? అని ప్రశ్నించారు. అంత వ్యయం పెట్టి కట్టాల్సిన అవసరం ఏం వచ్చిందని ప్రశ్నించారు. విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఇప్పుడు చాలా తక్కువధరకే విద్యుత్ దొరుకుతుందని స్పష్టం చేశారు. విద్యుత్ చార్జీల పెంపు ఆలోచన లేదని అన్నారు. కేసీఆర్‌కు ఉన్న ఆర్థిక వెసులుబాటు తమకు లేదని చెప్పారు. తెలంగాణ ఏర్పడ్డప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉంది, కానీ పదేళ్లలో రూ. 8లక్షల కోట్లు కేసీఆర్ తెలంగాణపై అప్పు చేశారని విమర్శించారు. ఏ పథకాన్ని ఆపలేదు. త్వరలోనే పథకాలను గ్రౌండ్ చేస్తామని హామీ ఇచ్చారు. పదేళ్లలో విడుతాల వారిగా చేసిన దానికంటే తాము రుణమాఫీ చేసిన మొత్తం ఎక్కువేనని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, కేసీఆర్ చేసిన అప్పులను ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతాం, పథకాలను ఎగ్గొట్టాలనే ఆలోచన లేదని చెప్పారు. హైడ్రాలో ఒక్కటే పేదల ఇల్లు కూలిందని చెప్పారు. "సోషల్ మీడియాలో అనైతికంగా ప్రచారం చేస్తున్నారు. విచ్చలవిడిగా డబ్బు ఖర్చు పెడుతూ పట్టుకుందమంటే పట్టుకునే వీలు లేకుండా విదేశాల్లో ఉంటూ నడుపుతున్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో యథేచ్ఛగా చెరువుల కబ్జా జరిగింది. వయనాడులో జరిగిన విధ్వంసం తెలంగాణలో జరగకూడదనే యుద్ధప్రాతిపదికన మూసీ ప్రక్షాళన చేపట్టాం. విడతల వారిగానే మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. హైడ్రాతో పేదవారికి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటాం. హైడ్రా, మూసీపై రివ్యూ చేస్తున్నాం. పేద, మధ్యతరగతి వారికి అన్యాయం కలగకుండా చర్యలు ఉంటాయి. అనుమతులు ఉన్నవాటిని వదిలేయాలి. మూసీలో మాత్రం స్వచ్ఛందంగానే కొందరు ముందుకు వచ్చారు. వారికి ఉపాధి కల్పన, మిగతా అంశాలపై ప్రభుత్వం కట్టుబడి ఉంది. జీవో నెంబర్ 29పై ఎవరికి నష్టం జరుగదని అధికారులు చెప్పారు. మెరిట్ లిస్ట్‌లో ఎవరికి అన్యాయం జరగడం లేదు. జీవో నెంబర్ 29పై ఎవరు ఆందోళన చేశారో, ఎందుకు చేశారో తెలియడం లేదు. 9 నెలలు అవుతుంది, ప్రతిపక్ష నేత ఎక్కడికి పోయాడు. ప్రజల సమస్యలపై కేసీఆర్ ఎందుకు బయటకు రావడం లేదు. కేసీఆర్‌కు ప్రజలు ప్రతిపక్ష నేత హోదా ఇస్తే ఆయన చేస్తున్నది ఏంటి. సీఎం తమ్ముడు తిరుపతి రెడ్డి ఆయన ఇల్లును కూల్చమనే చెప్పారు, కానీ కోర్టు డైరెక్షన్ వల్లే కూల్చలేదు. ప్రభుత్వానికి ఎవరైనా విరాళాలు ఇవ్వొచ్చు, అదాని ఇచ్చారు అంతే. ప్రతిపక్షాల రాద్ధాంతంతో ప్రజలు ఆందోళనలో ఉన్నారు, అంతే తప్ప భవిష్యత్ తరాలకోసమే, మూసీ ప్రక్షాళన. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్రభావం ఉండదు. ఫిరాయింపులపై కోర్టుదే తుది నిర్ణయం. చేరికల విషయంలో జీవన్ రెడ్డికి వివరించిన తర్వాతే చేర్చుకున్నాం. జీవన్ రెడ్డికి మేము, పార్టీ అండగా ఉంటుంది. పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని అనుకున్నప్పుడు స్థానికంగా కొన్ని ఇబ్బందులు తప్పవు, వాటిని సర్దుబాటు చేసుకోని ముందుకు వెళ్తాం. బీఆర్ఎస్‌లో ఏముందని చేరతారు. కేసీఆర్ కనబడటం లేదు, ఎవరిని చూసి బీఆర్ఎస్‌లో చేరతారు. ఏ కేసును నీరుగార్చే ప్రయత్నం చేయడం లేదు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, భూ ఆక్రమణలు ఇలా అన్ని కేసుల విచారణ ఉంటుంది, ఫోన్ ట్యాపింగ్ పెద్ద వ్యవహారం. కేంద్రాచట్టలు వర్తిస్తాయి. పార్టీ మెన్ అనే నాకు అందరూ మద్దతుగా నిలుస్తున్నారు. పార్టీకి, ప్రభుత్వానికి అనుసంధానకర్తగా గాంధీ భవన్ ఉంటుంది. కేసీఆర్ చేసినట్లు మేము మోసం చేయమనే క్లారిటీతో ప్రజలున్నారు. 6 గ్యారెంటీలను తూచా తప్పకుండా అమలుచేస్తాం. డబ్బుల వెసులుబాటు లేకపోవడంతోనే కొంత ఆలస్యం జరుగుతుంది. పట్టరానిదే పథకాలు అమలు చేస్తున్నమా. మంత్రులకు స్వేచ్ఛ ఉంది" అని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. "చేరికలు ఆగలేదు. రాష్ట్ర ఆదాయం తగ్గలేదు. గతంలో ఉన్నట్లే ఇప్పుడు ఉంది. కొత్త పాత కలయికతో పార్టీలో కొత్త ఇబ్బందులు వచ్చాయి, వాటిని సర్దుబాటు చేస్తున్నాం. పార్టీలో ఉన్న నేతలను కాపాడుకునేందుకే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారని చెప్పుకుంటున్నారు. త్వరలోనే మరిన్ని చేరికలు ఉంటాయి. కేటీఆర్‌తో సన్నిహితంగా ఇన్ అండ్ ఔట్ ఉన్నవాళ్లే కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. జీవన్ రెడ్డి అనుచరుడి హత్యపై విచారణ చేయాలని సీఎం కార్యాలయం నుంచి ఆదేశాలు ఇచ్చారు. మంత్రివర్గ విస్తరణ అధిష్ఠానం, సీఎం చేతుల్లో ఉంది. టెక్నికల్ ఇష్యూస్ ఉన్నాయి, అందుకే చేరినట్లు అధికారికంగా ప్రకటించడం లేదు. పొంగులేటి పొలిటికల్ బాంబ్‌లపై నేను ఎదురుచూస్తున్నా. కొండాసురేఖ వ్యక్తుల పేర్లు తీసుకోని మాట్లాడి ఉండకూడదు, సబబు కాదు. ఎప్పటిదో పాత ఆడియా క్లిప్ లీక్ చేశారు. ఆవెను ట్రోల్ చేసిన బాధలో, ఆక్రోశంలో ఆమె అలా మాట్లాడారు" అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# సామాజిక మాధ్యమాల ద్వారా బూటకపు బాంబు బెదిరింపులను అరికట్టేందుకు హెచ్చరిక జారీ చేసిన ప్రభుత్వం

న్యూఢిల్లీ, అక్టోబర్ 28: భారతదేశంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న వివిధ విమానయాన సంస్థలకు వస్తున్న బూటకపు బాంబు బెదిరింపులను అరికట్టడానికి సోషల్ మీడియా వేదికలు, ఇతర అనుసంధాన వేదికల (ఇంటర్మీడియరీ సంస్థలు) బాధ్యతను స్పష్టం చేస్తూ ఎలక్ట్రానిక్స్, సమచార సాంకేతిక మంత్రిత్వ శాఖ (ఎమ్ఈఐటీవై) హెచ్చరికలు జారీ చేసింది. సోషల్ మీడియా వేదికలు తప్పనిసరిగా ఐటీ చట్టం, 2000, ఐటీ (మధ్యవర్తి మార్గదర్శకాలు, డిజిటల్ మీడియా నైతిక నియమావళి) నిబంధనలు, 2021 అలాగే భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), 2023కి కట్టుబడి ఉండాలని ఎమ్ఈఐటీవై స్పష్టం చేసింది. ప్రజా భద్రత, రక్షణను దృష్టిలో ఉంచుకుని ఈ వేదికలు అలాంటి చట్టవిరుద్ధమైన సమాచారాన్ని వెంటనే తొలగించాల్సిన అవసరం ఉందని తెలిపింది.

విమానాలకు బూటకపు బాంబు బెదిరింపుల వంటి ఘటనలు దేశ ప్రజల భద్రత, రక్షణకు పెను ముప్పుగా మారవచ్చు. ఇటువంటి బూటకపు బాంబు బెదిరింపులు పెద్ద సంఖ్యలో పౌరులను ప్రభావితం చేస్తూ దేశ ఆర్థిక భద్రతను కూడా అస్థిరపరుస్తాయి. అలాగే, సోషల్ మీడియా వేదికలపై "ఫార్వార్డింగ్/రీ-షేరింగ్/రీ-పోస్టింగ్/రీ-ట్వీటింగ్" వంటి ఎంపికలు అందుబాటులో ఉన్నందున, అటువంటి బూటకపు బాంబు బెదిరింపుల వ్యాప్తి నియంత్రణ కష్టంగా మారింది. ఇటువంటి బూటకపు బాంబు బెదిరింపులు చాలా వరకు తప్పుడు సమాచారం కలిగి ఉండి, ప్రజా భద్రతకు, విమానాల కార్యకలాపాలకు, ప్రయాణికుల భద్రతకు విఘాతం కలిగిస్తున్నాయి.

ఈ విషయంలో, సోషల్ మీడియా సహా మధ్యవర్తులంతా సమాచార సాంకేతికత చట్టం, 2000 ("ఐటీ చట్టం"), సమాచార సాంకేతికత (మధ్యవర్తి మార్గదర్శకాలు, డిజిటల్ మీడియా నైతిక నియమావళి) నిబంధనలు, 2021 ("ఐటీ నిబంధనలు-2021") ప్రకారం ప్రజా భద్రతను, దేశ భద్రతను ప్రభావితం చేసే ఇలాంటి తప్పుడు సమాచారాన్ని వెంటనే తొలగించాల్సిన బాధ్యతను కలిగి ఉంటారు.

ఐటీ నిబంధనలు-2021 ప్రకారం ఏ వినియోగదారుడు కూడా అలాంటి ఏవైనా చట్టవ్యతిరేకమైన, తప్పుడు సమాచారాన్ని హోస్ట్ చేయడానికి, ప్రదర్శించడానికి, అప్‌లోడ్ చేయడానికి, సవరించడానికి, ప్రచురించడానికి, ప్రసారం చేయడానికి, నిల్వ చేయడానికి, నవీకరించడానికి లేదా షేర్ చేయడానికి వీలు లేకుండా సోషల్ మీడియా సహా సంబంధిత మధ్యవర్తులు అవసరమైన చర్యలను వెంటనే చేపట్టేందుకు అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంటుంది. అంతేకాకుండా, మధ్యవర్తులు వారికి నిర్దేశించిన బాధ్యతల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించని సందర్భంలో లేదా చట్టవిరుద్ధమైన చర్యకు సహకరించిన లేదా సహాయం చేసినపుడు.. ఐటీ చట్టం-2021, అలాగే ఐటీ నిబంధనల మేరకు, సోషల్ మీడియా మధ్యవర్తులకు అందుబాటులో ఉండే లేదా వారు హోస్ట్ చేసే ఏదైనా తృతీయ పక్ష సమాచారం, డేటా లేదా కమ్యూనికేషన్ లింక్‌కు ఐటీ చట్టంలోని సెక్షన్ 79 ప్రకారం అందించే బాధ్యత నుంచి మినహాయింపు వర్తించదు.

ఐటీ నిబంధనలు, 2021లో అందించిన బాధ్యతల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించడంలో మధ్యవర్తులు విఫలమైతే, ఐటీ చట్టంలోని సెక్షన్ 79 నిబంధన అటువంటి మధ్యవర్తికి వర్తించదు. అలాగే వారు ఐటీ చట్టం, భారతీయ న్యాయ సంహిత-2023 ("బీఎన్ఎస్") సహా ఏదైనా చట్టం ప్రకారం పర్యవసాన చర్యలకు బాధ్యత వహించాల్సి ఉంటుంది.

సోషల్ మీడియా సహా మధ్యవర్తుల కోసం కింది కీలక బాధ్యతలను మంత్రిత్వ శాఖ పునరుద్ఘాటించింది:

1. తప్పుడు సమాచారాన్ని సత్వరం తొలగించడం: సోషల్ మీడియా సహా మధ్యవర్తులు తమ విధి నిర్వహణ బాధ్యతలను తప్పనిసరిగా పాటించాలి. అలాగే కచ్చితమైన సమయపాలనతో బూటకపు బాంబు బెదిరింపుల సమాచారం సహా చట్టవిరుద్ధమైన సమాచారాన్ని నిలిపివేయాలి లేదా తొలగించాలి.

2. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత-2023 ప్రకారం నేరాలను గురించి ఫిర్యాదు చేయడం: భారతదేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమాధికారం, భద్రత లేదా ఆర్థిక భద్రతకు ముప్పు కలిగించే లేదా ముప్పు కలిగించే అవకాశం ఉన్న కార్యకలాపాలు లేదా చర్యలను గురించి మధ్యవర్తులు తప్పనిసరిగా ఫిర్యాదు చేయాలి.


3. ప్రభుత్వ సంస్థలకు సహకరించడం: విచారణలు లేదా సైబర్ భద్రత వ్యవహారాల్లో సోషల్ మీడియా మధ్యవర్తులు అధికారిక ప్రభుత్వ సంస్థలకు సంబంధిత సమాచారాన్ని, సహకారాన్ని నిర్ణీత గడువులోగా అందించాలి (వీలైనంత త్వరగా..అదీ 72 గంటల్లోపు).

# ఉద్యమ కారులకి ఇచ్చిన హామీల అమలు పై స్పష్ట మైన ప్రకటన చేయాలి

## - తెలంగాణ ఉద్యమ కారుల ను గుర్తించటానికి ఒక కమిటీ ఏర్పాటు చేసి గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలి

## -తెలంగాణ ఉద్యమకారుల బంధువుగా మారండి సీఎం రేవంత్ రెడ్డి

## - తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ డిమాండ్



హైదరాబాద్ అక్టోబర్ 29 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); ఉద్యమ కారుల కి ఇచ్చిన హామీల అమలు పై స్పష్టమైన ప్రకటన చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ డిమాండ్ చేసారు. గారి ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశం లో . చిమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమకారుల కి ఇచ్చిన హామీలను అమలు చేసి ఉద్యమకారుల బంధువుగా మారాలని సి.ఎం.రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేసారు. 1.తెలంగాణ ఉద్యమ కారుల ను గుర్తించటానికి ఒక కమిటీ ఏర్పాటు చేసి గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఉద్యమ కారుల కి ఇచ్చిన హామీల అమలు పై స్పష్టమైన ప్రకటన చేయాలని, 3.ఉద్యమ కళా కార్డుల కి సాంస్కృతిక సారధి లో 1000 ఉద్యోగాలు కల్పించాలని, ఇందిరమ్మ ఇండ్ల లో 10 శాతం వాటా ఉద్యమ కారుల కి . ఉద్యమ కళాకారులకి కేటాయించాలని, 5.అమర వీరుల కుటుంబాల అన్నింటిని ఆదుకోవాలని, 6.తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఉద్యమ కళా కారుల కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, వృద్ధ కళా కారుల కి పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఉద్యమకారుల ను తెలంగాణ రాష్ట్ర సాధకులు గా గుర్తించి గౌరవించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రికివిజ్ఞప్తి చేసారు. ఈ సమావేశం లో మహిళా విభాగం అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి కార్యనిర్వాహక అధ్యక్షులు బల్దేవ్ రెడ్డి ఉపాధ్యక్షులు కొంతం వీరస్వామి, పాకాల రామచందర్, జానకి రెడ్డి, మేడి అనిల్ కుమార్. మీడియా అధికార ప్రతినిధి తాడూరి గగన్ కుమార్ ఎజఈ టివి ప్రతినిధి వెంగళ భాస్కర్ 1969 ఉద్యమకారులు కొండ స్వామి, సుదర్శన్ రావు యాదవ్, శివకుమార్ నేతగ్రేటర్ కమిటీ గుండు దయానంద్ స్వరూప, నజరీన్ కాశాధికారి జంగా సుదర్శన్ కమిటీ సభ్యులు దసరం శ్రీనివాస్ పోచయ్య రాంబాబు, ప్రభాకర్తదితరులు పాల్గొన్నారు

# ఆస్తుల పంపకంపై వైఎస్సార్ నిర్ణయం అబద్ధమని మీ బిడ్డలపై ప్రమాణం చేయగలరా?

## -విజయసాయి రెడ్డిని ప్రశ్నించిన షర్మిల

అమరావతి అక్టోబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );జగన్-షర్మిల ఆస్తుల పంపకం వివాదంలో తాజాగా వైసిపి ఎంపి విజయసాయి రెడ్డి కూడా పలు వ్యాఖ్యలు చేశారు. ఆస్తి గొడవ అయితే పరిష్కారం చేసుకోవచ్చని, కానీ ఇది ఆస్తి గొడవ కాదని, అధికారం కోసం గొడవ అని విజయసాయిరెడ్డి విమర్శలు చేశారు. చంద్రబాబు కళ్లలో ఆనందం కోసమే షర్మిల మీడియా సమావేశాలు పెడుతుందని, షర్మిల మీడియా సమావేశాల్లో 95 శాతం జగన్ ను విమర్శించడమే జరుగుతోందని ఆరోపించారు. విజయసాయి వ్యాఖ్యలపై షర్మిల బదులిచ్చారు. విజయసాయి మాట్లాడిందంతా జగన్ ఇచ్చిన స్క్రిప్టేనని అన్నారు. జగన్ ఇచ్చిన స్క్రిప్ట్ చదవలేదని విజయసాయిరెడ్డి ప్రమాణం చేయగలరా? అని ప్రశ్నించారు. ఆస్తుల్లో నలుగురు బిడ్డలకు వాటా అని నాడు వైఎస్సార్ కరాఖండీగా తీర్మానించారని షర్మిల స్పష్టం చేశారు. ఆస్తుల పంపకంపై వైఎస్సార్ నిర్ణయం అబద్ధమని మీ బిడ్డలపై ప్రమాణం చేయగలరా? విజయసాయి రెడ్డిని ప్రశ్నించారు.

# బిజెపి సంస్థాగత ఎన్నికల రాష్ట్ర రిటర్నింగ్ అధికారిగా ఎండల బాధ్యతలు

హైదేర్రాబాద్ అక్టోబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );బిజెపి సంస్థాగత ఎన్నికల రాష్ట్ర రిటర్నింగ్ అధికారిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉ బిజెపి మాజీ శాసనసభ పక్ష నాయకులు (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్) ఎండల లక్ష్మినారాయణ నియమితులైన తర్వాత బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కార్యాలయం ప్రారంభించిన తర్వాత బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర ప్రధాన కారదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రాష్ట్ర సహా రిటర్నింగ్ అధికారులు గా నియమితులైన జి ఆర్ కరుణాకర్, గీత మూర్తి, బిజెపి రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి డాక్టర్ బి ఉమాశంకర్, బిజెపి రాష్ట్ర కార్యాలయం ఇంచార్జ కె.వి.ఎస్.ఎన్.రాజు, బిజెపి నాయకులు మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారత్ పైన దృష్టి

న్యూఢిల్లీ, అక్టోబర్ 28: ఈ ఏడాది భారత్-జర్మనీ వ్యూహాత్మక భాగస్వామ్యానికి 25 ఏళ్లు. రాబోయే 25 సంవత్సరాలకు అభివృద్ధి చెందిన భారత్ (వికసిత్ భారత్) కోసం ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాం. ఈ కీలక సమయంలో జర్మనీ క్యాబినెట్ భారతదేశ ప్రాథమ్య (ఫోకస్ ఆన్ ఇండియా) పత్రాన్ని (డాక్యుమెంట్) ను విడుదల చేయడం సంతోషించదగింది. "ఫోకస్ ఆన్ ఇండియా" పత్రం ప్రపంచంలోని రెండు ప్రధాన ఆర్థిక వ్యవస్థలు, ప్రపంచ ప్రజాస్వామ్యాలు కలసి ప్రపంచ అభ్యున్నతి కోసం ఒక శక్తిగా మారడానికి ఎలా సహకరించుకోవాలన్నదిపై మార్గదర్శనను అందిస్తుంది.

విలక్షణ మార్పు: అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ, ప్రజాస్వామ్యం... ఈ రెండింటి వల్ల భారతదేశం గణనీయమైన మార్పులను చూస్తోంది. తదనుగుణంగా, భారతదేశం ప్రపంచ వ్యవహారాల్లో నిర్ణయాత్మక పాత్రను పోషించగలుగుతోంది. సుస్థిరమైన, పక్షపాత రహిత ప్రపంచాన్ని సృష్టించాలన్న ఆకాంక్ష అందులో ప్రతిఫలిస్తోంది.

అంతర్జాతీయ ప్రభావం: ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా, అంతర్జాతీయ విధానాలను రూపొందించడంలో భారత్ పాత్ర కీలకం. అందరికీ సుస్థిర భవిష్యత్తును అందించడానికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు (ఎస్డిజిలు) అనుగుణంగా వాతావరణ పరిరక్షణ, పర్యావరణ సుస్థిరత, జీవవైవిధ్య పరిరక్షణ లక్ష్యంగా వివిధ కార్యక్రమాలలో దేశం చురుకుగా పాల్గొంటోంది.

శాంతియుత మధ్యవర్తిత్వ పాత్ర: రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వంటి సంఘర్షణల శాంతియుత పరిష్కారంలో సహకరించడానికి భారతదేశం చూపుతున్న సంసిద్ధత దౌత్యం పట్ల, ప్రపంచ సమస్యల పరిష్కారం పట్ల దాని నిబద్ధతను రుజువు చేస్తున్నది. ఈ పాత్ర బాధ్యతాయుతమైన ప్రపంచ శ్రేయోభిలాషిగా భారతదేశ ఖ్యాతిని పెంచుతుంది.

ప్రాంతీయ సుస్థిరత: ఐక్యరాజ్య సమితి చార్టర్, అంతర్జాతీయ చట్టాలపై ఆధారపడి ఉన్న ప్రపంచ నిర్వహణ గణనీయ ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఒక ప్రాంతంలో... భారతదేశం స్థిరత్వాన్ని ప్రోత్సహించే ప్రభావాన్ని కలిగి ఉంది. 21వ శతాబ్దపు అంతర్జాతీయ క్రమాన్ని రూపొందించడంలో ఇండో- పసిఫిక్‌లోని భౌగోళిక రాజకీయ వైరుధ్యాలు, ఈ ప్రాంతంలోని ఆర్థిక అంశాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.

అభివృద్ధి చెందుతున్న దేశాల (గ్లోబల్ సౌత్) గళంగా: అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రయోజనాల కోసం వాదించే గ్లోబల్ సౌత్ కు భారతదేశం ప్రముఖ ప్రతినిధి. జీ-20, బ్రిక్స్, షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ వంటి వేదికల్లో పాల్గొనడం ద్వారా ప్రపంచ చర్చల్లో ప్రాతినిధ్యం తక్కువగా ఉన్న వారి గళాన్ని భారత్ బలంగా వినిపిస్తోంది.

వేగవంతమైన ఆర్థికవృద్ధి: వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా గుర్తింపు పొందిన భారత్ 2030 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అంచనా.

పెరుగుతున్న సౌభాగ్యం, విస్తృతమైన దేశీయ మార్కెట్, మౌలిక సదుపాయాలు, టెక్నాలజీలో గణనీయమైన పెట్టుబడులు ఈ వృద్ధికి దోహదపడుతున్నాయి.

ఆవిష్కరణ, సాంకేతికతలో నాయకత్వం: సమాచార సాంకేతికత, డిజిటల్ మౌలిక సదుపాయాలు, అంతరిక్ష అన్వేషణలో విశేష ప్రగతిని సాధించిన భారత్ ప్రపంచ ఆవిష్కరణల కేంద్రంగా (గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్) గా అవతరించింది. ఈ నాయకత్వం... ఆర్థిక వృద్ధికి దోహదం చేయడమే కాకుండా, ప్రపంచ సాంకేతిక పరిజ్ఞానం భవిష్యత్తును రూపొందించడంలో భారతదేశాన్ని ప్రధానమైన స్థానంలో నిలబెట్టింది.

# ప్రతి నెల 2వ, 4వ ఆదివారాల్లో శ్రీ రామ కృష్ణ సేవా మందిర్ యందు ఉచిత వైద్య సేవలు

## -శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు, కటంగూరి సత్యనారాయణ రెడ్డి



హనుమకొండ అక్టోబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ప్రతి నెల 2వ, 4వ ఆదివారాల్లో హనుమకొండ శ్రీ రామ కృష్ణ సేవా మందిర్ యందు ఉచిత వైద్య సేవలు నిర్వహిస్తున్నట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు, కటంగూరి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఆదివారం మొదట మూర్తిత్రయంనకు హారతి, జ్యోతి ప్రజ్వలన తో ఉచిత వైద్య శిబిరం ను ఆయన ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ రామకృష్ణ సేవా సమితి, కేఎల్ఎన్ రెడ్డి కాలనీ, హనుమకొండ ప్రాంగణంలో ఓరుగల్లు హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్, వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ప్రతినెలా 2వ, 4వ ఆదివారాల్లో ఉదయం 9 నుండి 11 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు, కటంగూరి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సేవా సమితి ద్వారా గర్భస్థ శిశువు నుండి వార్ధక్య దశ వరకు ఆర్యజనని సేవలు, బాల సంస్కార్, యోగా, శిక్షణ తరగతులు , ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవాలని కోరారు. మొదట మూర్తిత్రయంనకు హారతి, జ్యోతి ప్రజ్వలన తో ఉచిత వైద్య శిబిరం ప్రారంభమైంది. దాదాపు 20 మందికి ఉచిత వైద్య పరీక్ష చేసి వారికి అవసరమైన మందులు ఇవ్వబడినవి. తిరిగి వచ్చే నెల 2వ ఆదివారం శిబిరం ఉందని డాక్టర్లబృందం తెలియజేసింది. కమిటీ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస స్వామి, కెవి రావు, కే.సూర్య, లక్ష్మి రావు, పార్వతి, వీణ హోమియో పతిక్ డాక్టర్ల బృందం నుండి గౌరవాధ్యక్షులు డా? సుధాకర్ రావు, అధ్యక్షులు భీంగాని లక్ష్మినారాయణ, ఉపాధ్యక్షులు కమల్ కిషోర్, ప్రధాన కార్యదర్శి రాంబాబు, కోశాధికారి బాసాని శ్రీకాంత్, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీధర్, ఎక్జ్క్యూటివ్ మెంబర్ సాయికృష్ణ, గీతా లక్ష్మి కీర్తి, పాల్గొన్నారు.

# జన్వాడ ఫార్మ్ హౌస్‌లో జరిగిన రేవ్ పార్టీ, డ్రగ్స్ వినియోగంపై సమగ్ర విచారణ జరుపాలి

## -ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాత డిమాండ్



హైదరాబాద్ అక్టోబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );జన్వాడ ఫార్మ్ హౌస్ లో జరిగిన రేవ్ పార్టీ, డ్రగ్స్ వినియోగం పై సమగ్ర విచారణ జరిపి దోషులపై ఖటిన చర్యలు తీసుకోవాలని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాత డిమాండ్ చేసారు.,శనివారం రాత్రి జన్వాడ ఫార్మ్ హౌస్ లో జరిగిన రేవ్ పార్టీ, డ్రగ్స్ వినియోగం, అనుమతి లేని మద్యం, తడితడ అంశాలు, కేటీఆర్ స్వయానా బావమరిది రాజు పాకాల ఇందులో నిందితుడు అని తెలిసినందున ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ ఏసీపీ కి సుజాత మహిళ కాంగ్రెస్ ప్రతినిదిలతో కలిసి ప్రతినిధులు ఫిర్యాదు చేసారు.

# జన్వాడ ఫామ్‌హౌస్‌లో ఏం జరిగిందో ప్రజలకు ప్రభుత్వం తెలియజేయాలి

## -మెదక్ ఎంపీ రఘునందన్‌రావు డిమాండ్

హైదరాబాద్ అక్టోబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );హైదరాబాద్‌లో విచ్చలవిడిగా డ్రగ్స్ దందా జరుగుతోందని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. వీకెండ్ వచ్చిందంటే హైదరాబాద్ నగరంలో రేవ్ పార్టీలతో రెచ్చిపోతున్నారని మండిపడ్డారు. జన్వాడ ఫామ్‌హౌస్‌లో ఏం జరిగిందో ప్రజలకు ప్రభుత్వం తెలియజేయాలని డిమాండ్ చేశారు .పోలీసులే కొంతమంది పెద్దలను పంపినట్లు తెలుస్తుందని చెప్పారు. రేవ్‌పార్టీలో వీఐపీల పిల్లలున్నారని వార్తలొచ్చాయని, ఫామ్ హౌజ్ లో సీసీటీవీతోపాటు చుట్టూ ఉన్న సీసీ ఫుటేజ్ విడుదల చేయాలన్నారు. సీఎం రేవంత్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని అనుమానం ఉందని ఎంపీ రఘునందన్‌రావు అన్నారు.కాగా, జన్వాడ ఫామ్‌హౌస్‌లో రేవ్ పార్టీ నిర్వహిస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు శనివారం అర్ధరాత్రి దాడులు చేసి 42 మందిని అదుపులోకి తీసుకున్నారు. అనధికారికంగా విదేశీ మద్యం, అనుమతి లేకుండా రేవ్ పార్టీ నిర్వహించినందుకు కెటిఆర్ బావమరిది రాజ్ పాకాలపై పోలీసులు రెండు కేసులు నమోదు చేశారు.

# తెలంగాణ రాష్ట్రంలో లక్ష ఎకరాల్లో పామాయిల్ సాగు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

హైదరాబాద్ అక్టోబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తెలంగాణ రాష్ట్రంలో లక్ష ఎకరాల్లో పామాయిల్ సాగు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగుల పల్లిలో తుమ్మల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. "ఇటీవల తన మలేషియా పర్యటన వివరాలు వెల్లడించారు. మలేషియాలో ఆయిల్‌పామ్ సాగే ప్రధాన పంట. మలేషియా కంటే మనవద్దే సారవంతమైన భూములున్నాయి. ప్రభుత్వం సాయం చేస్తే పామాయిల్‌ను అధికంగా సాగు చేయవచ్చు. మన రాష్ట్రంలో ప్రతి సంవత్సరం లక్ష ఎకరాల్లో పామాయిల్ సాగే లక్ష్యం" అని చెప్పారు. అలాగే, అశ్వారావుపేట రోడ్డు విస్తరణ పనుల్లో ఎవరికీ అన్యాయం జరగకూడదని, భూవివాదాల్లో జోక్యం చేసుకుంటున్న దమ్మపేట ఎస్ఐపై మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ నార్కోటిక్ టెస్టులకు వెళ్లాలి: షబ్బీర్ అలీ

హైదరాబాద్ అక్టోబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ నార్కోటిక్ టెస్టులకు వెళ్లాలని ప్రభుత్వ సలహాదారు, కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీ అన్నారు. మాటిమాటికి డ్రగ్స్ ఆరోపణలకు కెటిఆర్ కు ఏమిటి సంబంధం? అని ఆయన ప్రశ్నించారు. 'ఒకసారి నార్కోటిక్ టెస్ట్ చేయించుకుంటే నీ మీద ఉన్న ఆరోపణలు పోతాయి కదా?' అన్నారు. "టెస్టు చేయించుకుని సర్టిఫికేట్ పొందాలని, తర్వాత తన మీదవచ్చిన డ్రగ్స్ ఆరోపణలకు సంబంధం లేదని, అవి కేవలం రాజకీయ ఆరోపణలు అని చెబితే సరిపోతుందన్నారు".

# బడుగు శ్రీరాములుకు ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ పురస్కారం ప్రదానం




చౌటుప్పల్, అక్టోబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); చౌటుప్పల్ కు చెందిన ప్రముఖ విద్యావేత్త బడుగు శ్రీరాములు సామాజిక, సాంస్కృ?కతిక, సాహిత్య, ఆధ్యాత్మిక ధార్మిక కళా రంగాల్లో చేసిన విశేష కృషిని గుర్తించి ఏపీజె అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ పురస్కారంకు ఎంపికయ్యాడు ఈ మేరకు మెగా సిటీ నవ కళావేధికలో జరిగిన అవార్డు ప్రధానోత్సవంలో మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలచారి, దైవాజ్ఞశర్మ, అధ్యక్షులు అంకెనపల్లి మల్లికార్జునరావు, కార్యనిర్వాహణ కార్యదర్శి రాఘవ, ప్రముఖ వైద్యులు డా॥టి. అనందమూర్తి గార్ల చేతుల మీదుగా అవార్డును బడుగు శ్రీరాములు అందుకున్నారు. ఈ సందర్భంగా పాలకూర్ల శివయ్యగౌడ్ స్మరక ఫౌండేషన్ చైర్మన్ పాలకుర్ల మురలి బడుగు శ్రీరాములు ఏపీజె అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ అవార్డును అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. మునుముందు మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. అలాగేశ్రీ భావనారుషి కళానికేతన్ గౌరవ అధ్యక్షులు గోశిక భిక్షపతి, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజుచారి, , బొంగు జంగయ్యగౌడ్, డా?వేముల నర్సింహా, అక్షఅ కళాభారతి సాంస్కృ?కతిక కార్యదర్శి గట్టు రవిలు బడుగు శ్రీరాములు ను అభినందించారు

# గుట్కా పాన్ మసాలాపై పశ్చిమ బెంగాల్ నిషేదం

కోల్‌కతా అక్టోబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : గుట్కా, పాన్ మసాలాపై నిషేధాన్నిపశ్చిమ బెంగాల్ సర్కారు మరో ఏడాది పొడిగించింది. పొగాకు లేదా నికోటిన్‌తో తయారు అయ్యే గుట్కా, పాన్ మసాలా లాంటి వాటిని తయారు చేసినా, దాచిపెట్టిన, అమ్మినా నేరంగా పరిగణించనున్నారు. నవంబర్ 7వ తేదీ నుంచి ఈ నిషేధ ఆదేశాలు అమలుకానున్నాయి. రాష్ట్ర ఆరోగ్య శాఖ అక్టోబర్ 24వ తేదీన ఆ ఆదేశాలు జారీ చేసింది. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా.. ఈ ఆదేశాలు ఇచ్చినట్లు ప్రభుత్వం చెప్పింది. ఫుడ్ సేఫ్టీ చట్టంలోని సెక్షన్ 30, స్టాండర్డ్స్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు ఫుడ్ సేఫ్టీ కమిషనర్ తన ఆదేశాల్లో పేర్కొన్నారు.

# అరికెపూడి నియామకంపై బీఆర్ఎస్ భగ్గు

## -సమావేశంలోనే అరికెపూడిని నిలదీత

## -నిరసన వ్యక్తం చేసి, మీటింగ్ బహిష్కరణ



హైదరాబాద్, అక్టోబర్ 28:తెలంగాణ అసెంబ్లీలో నేడు పీఏసీ సమావేశం నిర్వహించారు.. ఈ భేటీకి హాజరైన ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు పీఏసీ ఛైర్మన్ అరెకపూడి గాంధీ నియామకాన్ని నిరసిస్తూ సమావేశాన్ని బహిష్కరించారు. సభ్యులుగా ఉన్నన వేముల ప్రశాంత్, సత్యవతి రాథోడ్, ఎల్.రమణ తమ నిరసన సమావేశంలో వ్యక్తం చేసి,అనంతరం మీటింగ్ ను బాయ్ కాట్ చేశారు.. .అనంతరం మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, సత్యవతి రాథోడ్, రమణలు మీడియాతో మాట్లాడారు.. పీఏసీ చైర్మన్ పదవి ప్రతిపక్షాలకు ఇవ్వడం సంప్రదాయమని వేముల అన్నారు. గతంలో పీఏసీ చైర్పన్ విపక్ష పార్టీలకు చెందిన నాగం జనార్దన్‌రెడ్డి, ఎనమల రామకృష్ణుడు నాడు పీఏసీ చైర్మన్లుగా ఉన్నారన్నారు.. లోకసభలో కూడా గత పదేండ్లుగా ప్రతిపక్ష నాయకులే పీఏసీ చైర్మన్లుగా ఉన్నారని గుర్తు చేశారు ఇవాళ కూడా పీఏసీ కమిటీ సమావేశంలో ఇదే అంశాన్ని ప్రస్తావించామని చెప్పారు.

అరికెపూడి గాంధీ ప్రతిపక్ష సభ్యుడేనని మంత్రి శ్రీధర్‌బాబు అంటున్నారన్నారు. ఫిరాయింపు దారులతో సాక్షాత్తూ సీఎం రేవంత్ రెడ్డి సమావేశాలు నిర్వహించారనిఅ అంటూ జీవన్‌రెడ్డి లేఖపై శ్రీధర్‌బాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకోవాలని, ఆస్తులు కాపాడుకోవడానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారారని మధుయాష్కి గౌడ్ అన్నారని గుర్తుచేశారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బుల్డోజ్ రాజకీయాలు చేస్తున్నదని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ విమర్శించారు. గాంధీని కాంగ్రెస్ సభుడిగా ఒప్పుకునే ధైర్యం రేవంత్ రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ దాగుడు మూతలు ఆడుతున్నదని విమర్శించారు. ఆ పార్టీలో నాయకులే లేరా అని నిలదీశారు. గాంధీని అడ్డం పెట్టుకుని రేవంత్ రాజకీయాలు చేస్తున్నాడని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నదని విమర్శించారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైరా ఆత్మ కమిటీ చైర్మన్



ఖమ్మం, అక్టోబర్ 28: (నేటినిజం ప్రతినిధి):కొనిజర్ల మండలం అమ్మపాలెం గ్రామపంచాయతీ నందు దూదేకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గాలిబ్ పాషా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకల కార్యక్రమంలో భాగంగా వారి చిత్రపటానికి పాలభిషేకం చేసి బాణసంచా కాల్చి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి వారు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరిన వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాయల పుల్లయ్య, పొట్లపల్లి శేషగిరిరావు, తేజావత్ రామ్మూర్తి, బానోత్ బొజ్జనాయక్, సలీం, నాగేశ్వరరావు, నాగ సైదులు, రంజాన్, కృష్ణమూర్తి, రాంబాబు, ప్రవీణ్, హరినాథ్, శ్రీను, వేణుగోపాల్, పృథ్వీరాజ్, వెంకన్న, లాల్, సాయి, వీరేందర్, అన్వర్, సైదులు, హలీం, రాంబాబు, గాలిబ్ పాషా, బాసు, రవి, అన్సర్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటికి చింతనిప్పు కృష్ణచైతన్య జన్మదిన శుభాకాంక్షలు

## - అన్న క్యాంటీన్ ద్వారా 500మందికి అన్నదానం

ఖమ్మం, అక్టోబర్ 28: (నేటనిజం ప్రతినిధి):తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వాటర్స్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చింతనిప్పు కృష్ణ చైతన్య పుష్పగుచ్చం అందించి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఇంకా మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కృష్ణ చైతన్య ఖమ్మం నగరంలోని కాల్వొడ్డులో అన్న క్యాంటీన్ ద్వారా సుమారు 500 మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్ది కిషోర్ రెడ్డి, బొజెడ్ల రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలో రహస్యంగా ఉంచిన జీవోలన్నీ బహిర్గతం

అమరావతి అక్టోబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వైసీపీ ప్రభుత్వంలో రహస్యంగా ఉంచిన జీవోలు అన్నింటినీ బహిర్గతం చేయాలని నిర్ణయించింది. 2021 ఆగస్టు 15 నుంచి 2024 ఆగస్టు 28 వరకు ఇచ్చిన రహస్య జీవోలు అన్నింటినీ జీవోఐఆర్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సంబంధిత అధికారును ఆదేశించింది ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.జీవోఐఆర్ వెబ్‌సైట్ 2008లో ప్రారంభమైంది. అప్పటి నుంచి ప్రభుత్వానికి సంబంధించిన ఉత్తర్వులు, జీవో కాపీలను అందులో అప్‌లోడ్ చేస్తున్నారు. అయితే వైసీపీ ప్రభుత్వ హయాంలో 2021 ఆగస్టు 15 నుంచి 2024 ఆగస్టు 28 మధ్య విడుదల చేసిన ఉత్తర్వులను మాత్రం సైట్‌లో అప్‌లోడ్ చేయలేదు. ఉద్దేశపూర్వ కంగా జగన్ సర్కార్ జీవోలను రహస్యంగా ఉంచుతుందని అప్పటి ప్రతిపక్షాలపై టీడీపీ, జనసేన తీవ్ర విమర్శలు కూడా చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ రహస్య జీవోలను బయటపెట్టాలని నిర్ణయించింది.పారదర్శకత, సమాచారం నిమిత్తం ప్రభుత్వం విడుదల చేసే అధికారిక ఉత్తర్వులు పౌరులకు అందుబాటులో ఉండాల్సిందేనని జీఏడీ కార్యదర్శి సురేశ్‌కుమార్ తెలిపారు. అధికారిక నిర్ణయాలు జీవోల రూపంలో ప్రజలకు స్పష్టత ఇస్తాయని అన్నారు. అయితే మూడేళ్ల కాలానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు ప్రజలకు అందుబాటులో లేకపోతే సమాచార లోపం ఏర్పడుతుందని తెలిపారు. అందుకే మూడేళ్ల కాలానికి సంబంధించిన జీవోలు, ప్రభుత్వ ఉత్తర్వులను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసేలా ఆదేశాలు జారీ చేశామని అన్నారు.

# రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి అండగా నిలబడదాం:ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రికొత్తగూడెం, అక్టోబర్ 28 (నేటినిజం ప్రతినిధి) : పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా సోమవారం కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ హాలు నందు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసులు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేయుడానికి పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ మెగా రక్తదాన శిబిరం ద్వారా 130 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ అమరవీరులను ఎప్పటికీ మర్చిపోకుండా, నిత్యం గుర్తు చేసుకోవడానికి జిల్లాలో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పోలీసులు చేపడుతున్న ఇట్టి కార్యక్రమాలకు జిల్లా ప్రజలు, యువత నుండి అనూహ్య స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజాగా శరీరంలోకి కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. రక్తదానం చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలకు గురై తీవ్ర రక్తస్రావంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి, గర్భిణీ స్త్రీలకు, తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారి ప్రాణాలను నిలబెట్టడంలో మన వంతు బాధ్యత నిర్వహించొచ్చని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే రక్తదానం చేసిన పోలీసు అధికారులు సిబ్బంది, స్థానికులకు పండ్లను, బిస్కెట్ ప్యాకెట్లను పంచారు. ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ తో పాటు సిఐలు, ఎస్ఐలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం 3టౌన్ సీఐ శివప్రసాద్, జూలూరుపాడు సీఐ ఇంద్రాసేనారెడ్డి, ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమాఖ్య గ్రూప్ సంఘాల డబ్బులు బ్యాంకులో హోల్డ్.. సభ్యుల ఆందోళన..

నిజామాబాద్, అక్టోబర్ 28: తిరుమల పరస్పర సహాయక సంఘానికి సంబంధించి గ్రూపు సభ్యులు పొదుపు చేసు కున్న డబ్బులకు సంబంధించిన అకౌంట్ ను, బ్యాంకు సిబ్బంది ఎందుకు హోల్డ్ లో పెట్టారో సమాధానం చెప్పాలని గ్రూప్ సంఘాల అధ్యక్షురాలు శశిరేఖ, సంఘాల సభ్యులు ప్రశ్నించారు. మెప్మా శాఖ పరిధిలోని సమైక్య సంఘాల గ్రూప్ సభ్యులకు సంబంధించి బ్యాంకులో ఎలాంటి లావాదేవీలు చేయరాదని గ్రూప్ సంఘాల సభ్యుల డబ్బులను బ్యాంకులో హోల్డ్ లో పెట్టారు.

సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గౌతమ్ నగర్ లోని తిరుమల పరస్పర సహాయక సంఘ సభ్యులు నగరంలోని గోల్ హనుమాన్ వద్ద గల సహకార బ్యాంక్ ఎదుట ఆందోళన చేపట్టారు. సీఓ లావణ్యకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ? అనుమతి లేకుండా ఎలా అకౌంటు హోల్డ్ లో పెట్టారని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై సమాధానం చెప్పాలని సదరు బ్యాంకు మేనేజర్ ను నిలదీశారు.

సీఓ లావణ్య ప్రమేయంతోనే హోల్డ్ లో పెట్టినట్లు మేనేజర్ చెప్పాడని మహిళలు పేర్కొన్నారు. ఈ విషయమై పీడీకి ఫోన్ చేసినా లిఫ్ట్ చేయడం లేదని సంఘ సభ్యులు వాపోయారు. పూర్తిగా మెప్మా అవినీతిమయం అయిందని, సీఓ నుంచి మొదలుకొని ప్రతి ఒక్కరూ అవినీతికి పాల్పడుతున్నట్లు సమాఖ్య సభ్యులు ఆరోపించారు. మెప్మా శాఖలో అసలేం జరుగుతుంది.. జిల్లా కలెక్టర్ ఈ విషయమై వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

# రెండు రోజులలో విచారణకు హాజరుకండి

## -రాజ్ పాకాలకు హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, అక్టోబర్ 28:పోలీసుల నోటీసుల నేపథ్యంలో రాజ్ పాకాల హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. పోలీసులు అక్రమంగా ఈ కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని, తనను అరెస్ట్ చేయకుండా ఆదేశాలివ్వాలని పిటిషన్‌లో ఆయన కోరారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. పోలీసుల ఎదుట హాజయ్యేందుకు ఆయనకు రెండు రోజుల సమయం ఇచ్చింది. రాజ్ పాకాల తరఫున మయూర్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఇంట్లో పార్టీ చేసుకుంటే అక్రమంగా పోలీసులు వచ్చి దాడి చేశారన్నారు. ఆయన సంస్థలో పని చేసే ఉద్యోగికి డ్రగ్స్ పాజిటివ్ వస్తే రాజ్ పాకాలను నిందితుడిగా చేర్చారని కోర్టుకు వివరించారు. రాజకీయ దురుద్దేశంతోనే కేసు పెట్టారని, ఇవాళ ఉదయం 9.30కి నోటీసులు ఇచ్చి.. 11 గంటలకు విచారణకు రమ్మన్నారని కోర్టుకు తెలిపారు.

పోలీసుల తరఫున అదనపు ఏజీ ఇమ్రాన్ ఖాన్ వాదనలు వినిపించారు. అరెస్టు చేస్తామని తాము ఎక్కడా చెప్పలేదని, ఇప్పటి వరకు ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. అక్రమంగా మద్యం బాటిళ్లు లభించడంతోపాటు విజయ్ మద్దూరి అనే వ్యక్తికి డ్రగ్స్ పరీక్షలో పాజిటివ్ వచ్చిందని చెప్పారు. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదని, నిబంధనల ప్రకారమే రాజ్ పాకాలకు 41ఏ నోటీసులు ఇచ్చామని వివరించారు. దర్యాప్తులో తీవ్ర నిర్ణయాలేమీ తీసుకోబోమని కోర్టుకు తెలిపారు.

# ఫిబ్రవరి 12 నుంచి 15వ తేదీ వరకు మినీ మేడారం జాతర

ములుగు అక్టోబర్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో జరుగబోయే మినీ మేడారం జాతర తేదీలు ఖరారు అయ్యాయి. 2025 ఫిబ్రవరి 12 నుంచి 15వ తేదీ వరకు జాతర జరుగనున్నట్లు అధికారులు తెలిపారు. జాతరకు సంబంధించిన ఏర్పాటు ప్రారంభించాలని రాష్ట్ర దేవాదాయ శాఖను మేడారం పూజారుల సంఘం శనివారం కోరింది. కాగా, ఈ మినీ మేడారం జాతరలో అమ్మవార్లను గద్దెలపైకి తీసుకొస్తారు. గద్దెలపైన ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మేడారం మహా జాతర జరుగుతుంది.మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా మేడారంలో నాలుగు రోజుల పాటు జాతరను గిరిజన సంప్రదాయంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తుంటారు. ఈ నాలుగు రోజుల సమయంలో నిత్యం లక్షల మంది భక్తులు సమ్మక్క-సారలమ్మను దర్శించుకునేందుకు తరలివస్తుంటారు. సారలమ్మ సమ్మక్క గద్దెలకు చేరే నాటి నుంచి తిరిగి వన ప్రవేశం చేసేంత వరకు దాదాపు భక్తుల సంఖ్య కోటికి పైగా చేరుతుంది. రాష్ట్ర నలుమూలల నుంచి ఈ జాతరకు భక్తులు తరలి వస్తుంటారు

# నాని ఫైర్ వర్క్స్ షాప్ ని సందర్శించిన మంత్రి తుమ్మల



ఖమ్మం, అక్టోబర్ 28: (నేటినిజం ప్రతినిధి ):రఘునాధపాలెం మండలం వి.వెంకటాయపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన "నాని ఫైర్ వర్క్స్" షాప్ ను సందర్శించి యజమానిని అభినందించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం డిసిసి చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నాయకులు కమర్తపు మురళి, యలగొండ స్వామి, పాలేపు వెంకట రమణ, షాపు యజమాని, సిబ్బంది తదితరులున్నారు.

# సంతోషి రెడ్డి కి గ్లోబల్ ఉమెన్ ఇన్స్పిరేషన్ అవార్డు




హైదరాబాద్ అక్టోబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );బోడుప్పల్ మునిసిపాలిటి సూరజ్ నగర్ కు చెందిన సంతోషి రెడ్డి డిల్లి లో గ్లోబల్ ఉమెన్ ఇన్స్పిరేషన్ అవార్డు (ఉచిఎం) ను అందుకున్నారు.సంతోషి రెడ్డి ఉద్యోగ రిత్యా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని అంచెలంచెలుగా ఎదుగుతూ అపోలో హాస్పిటల్ లో డిజిఎం హెచ్ఆర్ పోసిషన్ లో జాబ్ చేస్తూ ఇటు ఇంట్లో గృహిణిగా రాణిస్తూ అటు సమాజంలో సమాజానికి ఏదో ఒకటి చేయాలనే తపనతో సమాజ సేవ చేస్తూ సమాజం లో స్త్రీలకు ఇస్పిరేషన్ గా ఉంటూ తనకంటూ గుర్తింపు పొందారు.ఇలాంటి డైనమిక్ ఎనర్జిటిక్ సంతోషి రెడ్డి అవార్డు అందుకున్న శుభ సందర్భంలో సూరజ్ నగర్ కాలానికి చెందినా ప్రముకులు ఆమెను కలిసి శుభాభినందనలు తెలియజేసారు.

# ఉచిత గ్యాస్ సిలిండర్ పథకానికి నిధులు విడుదల..

అమరావతి, అక్టోబర్ 28:ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఏపీ ప్రభుత్వం దీపావళి కానుక ప్రకటించిన సంగతి తెలిసిందే. దీపావళి సందర్భంగా ఈ నెల 31 నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభం కానుంది. కాగా, తాజాగా కూటమి ప్రభుత్వం ఈ పథకానికి నిధులు విడుదల చేసింది. ఉచిత గ్యాస్ సిలిండ్ పథకానికి సంబంధించి తొలివిడతలో రూ.895 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం.. గ్యాస్ కంపెనీలు, పౌరసరఫరాల ఉమ్మడి ఖాతాలకు నిధులు సమకూరుస్తుంది.ఇక, ఈ పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేయనున్నారు. అయితే ముందుగా వినియోగదారులు గ్యాస్ సిలిండర్ కోసం డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. సిలిండర్ డెలివరీ అయిన రెండు రోజుల్లోగా రాష్ట్ర ప్రభుత్వం ఖాతాదారుల ఎకౌంట్లలో నగదు జమ చేస్తుంది. పట్టణ ప్రాంతాలు వారికి? పేమెంట్ చెల్లించిన 24 గంటల్లో డీబీటీ ద్వారా డబ్బును జమ చేస్తుంది. అదే, గ్రామాల్లోని వారికి 48 గంటల్లో నగదు జమ అవుతుంది.

# తల్లి చివరి కోరికను తీర్చిన కుమార్తెలు.. మృతదేహం ఆస్పత్రికి విరాళం..

నిజామాబాద్, అక్టోబర్ 28: వైద్య కళాశాలకు తన తల్లి మృతదేహాన్ని అందజేసి సమాజం పట్ల బాధ్యతను చాటుకున్నారు. రెడ్ క్రాస్ సొసైటీ నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బోధన్ లో స్వర్గస్తురాలైన కమల మృతదేహాన్ని వారి కూతుర్ల ఆదేశానుసారం నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రయోగశాలకు అందజేశారు.

కమల 15 రోజుల ముందే తన కూతుర్లు స్వర్ణలత, హేమలతకి తన తదనంతరం తన మృతదేహాన్ని ప్రయోగశాలకి ఇవ్వమని కోరడంతో సోమవారం వారు తన తల్లి కమల మృతదేహాన్ని రెడ్ క్రాస్ నిజామాబాద్ జిల్లా శాఖ ద్వారా ప్రయోగశాలకు ప్రొఫెసర్ రవీనాపాల్ , ప్రొఫెసర్ డా.బాల్ రాజ్ కి ఇచ్చా రు.

ఇప్పటివరకు రెడ్ క్రాస్ ద్వారా 14 మృతదేహాలని ప్రభుత్వ కళాశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బుస్స ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్, కమల కూతుర్లు స్వర్ణ లతా గోపి, హేమలత కృష్ణ, బంధువులు పాల్గొన్నారు.